19వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
మంగళవారం 25 నవంబరు 2025
పేజీలు 8



## 37 మంది విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

## 30 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాలు ప్రారంభోత్సవం

# నాగులపాడులో మంత్రి గొట్టిపాటి పర్యటన

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం నాగులపాడు గ్రామంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సోమవారం పర్యటించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 37 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. విద్యకు ప్రాధాన్యం కల్పిస్తూ, గ్రామంలోని ప్రతి విద్యార్థి చదువు కోసం సౌకర్యాలను అందించాలనే లక్ష్యసాధనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినందుకు ఆనందంగా ఉందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అనంతరం, రూ.30 లక్షల సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన "యస్సీ కమ్యూనిటీ హాల్" ను ప్రజా వినియోగానికి అంకితం చేస్తూ ప్రారంభించారు. గ్రామ ప్రజల సామూహిక అవసరాలను



తీర్చే విలువైన వనరుగా ఈ కమ్యూనిటీ హాల్ నిలవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌లో ప్రజల

మిగతా 8లో

# రైతు, రైతు కూలీల అభివృద్ధి ధ్యేయం

## అగ్రహారం భూముల రైతులకు పెట్టుబడి సాయం: మంత్రి రవికుమార్

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: రైతు కూలీల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఇందులో భాగంగానే ఎన్నో ఏళ్ల తరబడి మక్కెనవారిపాలెం కొమ్మలపాడు సజాపురం గ్రామాలకు చెందిన ఈనాం అగ్రహారం భూముల రైతులకు కూడా అన్నదాత సుఖీభవ నిధులను అందజేస్తున్నామని పేర్కొన్నారు. మూడు గ్రామాల నుండి సుమారు 1370 మంది రైతులు అగ్రహారం భూములు సాగు చేసుకుంటుండగా వారిలో సుమారు వెయ్యి మంది రైతుల వరకు పెట్టుబడి సాయం ప్రభుత్వం నుండి అందిందని మిగతా వారికి కూడా అంచేందుకు అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. అద్దంకి నియోజకవర్గం నుండి 40,220 మంది రైతులకు 27 కోట్ల 80 లక్షల రూపాయల పెట్టుబడి సాయం అందించిన ఘనత తమ ప్రభుత్వానికి





చెందుతుందని ఆయన అన్నారు ఇందులో ఏటా రైతుకు రాష్ట్ర ప్రభుత్వం వాటాగా

మిగతా 8లో



## పేదల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత

### 20 మందికి రూ.12.33 లక్షల సీఎం రిలీఫ్ మంజూరు

### నగదు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. ఒంగోలు నియోజకవర్గ పరిధిలోని 20 మందికి రూ 12 లక్షల 33 వేలు ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు అయ్యింది. సోమవారం టిడిపి జిల్లా కార్యాలయంలో లబ్ధిదారులకు నగదు చెక్కులను దామచర్ల పంపిణీ చేశారు. పేదల ఆరోగ్యానికి సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఆర్ధిక ఆసరా అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అనేక రకాల వ్యాధులు ఉచితంగా కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, డివిజన్ నేతలు ఉన్నారు.



5 లో...

## రైతుసంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం

### రైతన్నా మీకోసంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి



## ప్రజా సమస్యల పరిష్కారానికే 'ప్రజా స్పందన'

### అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజల సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. నగరంలోని టిడిపి కార్యాలయంలో సోమవారం ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వయంగా ప్రజల నుంచి ఎమ్మెల్యే దామచర్ల అర్జీలను స్వీకరించారు. వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. ప్రజలు వెల్లడించిన ప్రతీ సమస్యను అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో వెంటనే చర్చించి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# ఊరచెరువు మరలా కలుషితం

## రూ.40 లక్షల నిధులు బూడిదలో పోసిన పన్నీరేనా?

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: నగరం నడిమధ్యలో ఉన్న ఊరచెరువు కంపు కొడుతోందని, ఆ కంపు నుంచి నగర ప్రజలను విముక్తి చేయాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సుమారు నాలుగు మాసాల కిందట ఒంగోలు నగరపాలకసంస్థ అధికారులను ఆదేశించారు. ఆయన ఆదేశాలతో కదిలిన కార్పొరేషన్ అధికారులు దాదాపు రూ.40 లక్షలకు పైగా నిధులు వెచ్చించి ఊరచెరువును శుభ్రం చేయించారు. కూరగాయాల మార్కెట్ వెనుక వైపున సుమారు ఐదెకరాల మేర విస్తరించి ఉన్న మురుగు కూపాన్ని తవ్వించి మురుగు నంతా తోడించి ఊరికి దూరంగా తరలించారు. చెరువును తవ్విన ప్రాంతంలో మట్టితో నింపి, రోలర్లతో తొక్కించి అందంగా తీర్చిదిద్దారు. దాదాపు ఒక పదివేల మంది ప్రజలతో పెద్ద మీటింగ్ పెట్టుకునే ప్రాంతంగా ఊరచెరువును అభివృద్ధిలోకి తెచ్చారు. ఇదంతా జరిగింది కూడా ఈనాలుగైదు మాసాలలోనే. అయితే అంత అందంగా తీర్చిద్దిన ఊరచెరువును కొంతమంది మరలా కలుషితం చేస్తున్నారు. పాత భవన నిర్మాణాలను కూల్చంగా వచ్చిన వ్యర్థాలను తీసుకు వచ్చి అక్కడ రోడ్డు పక్కన డంప్ చేస్తున్నారు. ఊరచెరువును మరలా డంపింగ్ యార్డులా తయారు చేస్తున్నారు. లక్షల రూపాయలు వెచ్చించి బాగు చేయించిన స్థలాన్ని మరలా పాత వాసనలోకే నెడుతుండటాన్ని చూసిన ఆప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఊరచెరువును అభివృద్ధిలోకి తీసుకు రావడానికి ఖర్చు చేసిన నిధులు బూడిదలో పోసిన పన్నీరు అవుతున్నాయని విమర్శిస్తున్నారు. బాగు చేయించిన స్థలానికి పెన్సింగ్ అయినా ఏర్పాటు చేసి ఉంటే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదని పలువురు సూచిస్తున్నారు. కార్పొరేషన్ అధికారులు స్పందించి ఊరచెరువులో వ్యర్థాలు డంప్ చేసే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





## మృతుని మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం

భట్టిప్రోలు, కొల్లూరు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల సమీప గ్రామమైన జువ్వలపాలెం కొత్తగూడెంకు చెందిన గురుకుల పెద్ద రంగయ్య అనారోగ్య కారణాలతో సోమవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న గ్రేస్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ కైతేపల్లి పాలెం రాజు మృతుని మట్టి ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని గ్రేస్ ఫౌండేషన్ సభ్యుల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా రంగయ్య కుటుంబ సభ్యులు గ్రేస్ ఫౌండేషన్ అధినేతకు కృతజ్ఞతలు తెలియజేశారు,

## మండల ఎస్‌టియు నూతన కార్యవర్గం ఎన్నిక






చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండల ఎస్ టి యు నూతన అధ్యక్షులుగా కే కిరణ్, ప్రధాన కార్యదర్శిగా ఎస్ వేణుగోపాలరావు, ఆర్థిక కార్యదర్శిగా ఎం మాణిక్య రావు ఏకగ్రీవ ఎన్నికయ్యారు. సోమవారం స్థానిక ఎస్ టి యు కార్యాలయంలో మల్లెల వెంకట శ్రీనివాసరావు అధ్యక్షతన పిట్టల వారి పాలెం ఎస్ టి యు మండల అధ్యక్షులు ఈ సాంబశివరావు పర్యవేక్షణలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే నూతన పిఆర్సి కమిటీ విధానాన్ని ఏర్పాటు చేసి 30% ఐ ఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎం శ్రీనివాస్ రెడ్డి, కే కోటేశ్వరరావు, ఎన్ సుబ్రహ్మణ్యం, దినేష్, షేక్ కరిమెల్ల, ఎన్ రవి బాబు తదితరులు పాల్గొన్నారు.



## కోటి సంతకాల సేకరణలో కరణం వెంకటేష్

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మండలం పాత చీరాల లో సోమవారం వైఎస్ఆర్సిపి ఇంచార్జి కరణం వెంకటేష్ పర్యటించారు. తొలుత దివంగత నేత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కూటమి ప్రభుత్వం, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల పోస్టర్ ను ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వం, ప్రభుత్వ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టి గ్రామప్రజల నుండి సంతకాలను సేకరించారు. రచ్చబండ కార్యక్రమం నిర్వహించి గ్రామప్రజలు నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్ర మంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, చీరాల మండల పరిధిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, మహిళలు, అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు..



## వివాహ రిసెప్షన్‌కు హాజరైయిన కరణం వెంకటేష్

చీరాల మేజర్ న్యూస్ చీరాల మండలం పాత చీరాలలో సోమవారం జరిగిన కొల్ల పద్మనాభస్వామి (లేటు) లక్ష్మి భారతి కుమారుడు సాయి తేజ మరియు ఊహశ్రీకన్య లా వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి చీరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కరణం వెంకటేష్ బాబు హాజరైయ్యారు. నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి బుద్ధిష్ట్ డెవలప్మెంట్ సర్క్యూట్‌లో భట్టిప్రోలు చేర్చాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: అమరావతి బుద్ధిష్ట్ డెవలప్మెంట్ సర్క్యూట్‌లో భట్టిప్రోలు పేరును చేర్చడానికి జిల్లా యంత్రాంగం, పర్యటకశాఖ రాష్ట్ర అధికారులకు నివేదికను పంపించాలని ది ఆది ఆంధ్ర నవ బుద్దిస్ట్ సొసైటీ కార్యదర్శి న్యాయవాది దోవ రమేష్ రాంజీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి వినోద్ కుమార్ కు విజ్ఞాపన పత్రాన్ని పలువురి తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ రాంజీ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 2024-29 పర్యాటక పాలసీలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా బౌద్ధ క్షేత్రాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అమ రావతి, విశాఖపట్నం కేంద్రాలుగా బుద్దిస్ట్ సర్క్యూట్స్ అభివృద్ధి, వాటికి ప్రచుర్యం కల్పించేందుకు కమిటీలను నియమిస్తూ పర్యాటక శాఖ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ జారీ చేసిన ఉత్తర్వులలో భట్టిప్రోలు పేరును విస్మరించారని పేర్కొన్నారు. అమరావతి సర్క్యూట్లో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని అమరావతి, గుంటుపల్లి, ఉండవల్లి, నాగార్జున కొండలను కృష్ణా జిల్లా పరిధి లోని ఘంటశాలను పర్యాటక అభివృద్ధి ప్రదేశా లుగా ఉత్తర్వులలో పేర్కొన్న ప్రభుత్వం, అమరావతి, నాగార్జున కొండ బౌద్ధ క్షేత్రాల కన్నా పురాతనమైన భట్టిప్రోలు బౌద్ధ క్షేత్రాన్ని చేర్చకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్ర పర్యాటక అధికారుల వైఖరిపై స్థానిక అధికారుల ద్వారా జిల్లా పర్యాటక అధికారి దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ స్పందన శూన్యమని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సత్వరమే స్పందించి భట్టిప్రోలు బౌద్ధ క్షేత్రాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరిచేందుకు పర్యాటక శాఖ ఉన్నత అధికారులకు తగిన నివేదికలను అందజేయాలని

## ఘనంగా జరిగిన ఎన్‌సిసి దినోత్సవ వేడుకలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: గత ఆదివారం గుంటూరు లోని గరల్స్ బెటాలియన్ ఆధ్వర్యంలో జెటాలి యన్ ప్రాంగణంలోనే యన్.సి.సి దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగి నది. టఈ వేడుకలలో బెటాలియన్ అన్ని పాఠశాలల నుండి ఇద్దరు బెస్ట్ కాటెట్స్ పాల్గొన్నారు. అదే విధంగా టీ.యం. రావు ఉన్నత పాఠశాల యన్.సి.సి ఫస్ట్-ఆఫీసర్ కె.వి.యల్.పార్వతి మరియు కాడెట్స్ తిరు పతమ్మ తదితరులు పాల్గొన్నారు. ఫస్ట్ ఆఫీసర్ కె.వి ఎల్ పార్వతి గత ఇరవై ఆరు సంవత్స రములుగా యన్.సి.సి. ఆఫీసర్ గా సేవలం దించి ఈ సంవత్సరం మేలో యన్ సి సి నుండి విరమణ పొందారు. దీనిని పురస్కరించుకొని 10(ఎ)గరల్స్ బెటాలి యన్ సి ఓ సుదర్శన, మరియు ఏవో లీలా అవినాష్ పట్వాల్ మరియు బెటాలియన్ సిబ్బంది ఘనంగా సత్కరించి, వారి సేవలను గర్తుచేసుకొన్నారు. పిమ్మట పాఠశాల బెస్ట్ కాంపెటెట్స్ తిరుపతమ్మ మరియు యాసీఠకునాలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సోమవారం పాఠ శాలలో జరిగిన ఒక కార్యక్రమంలో పార్వతి మేడం ను పాఠశాల కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జున రావు, పాఠశాల ప్రధానో పాధ్యా యులు చందులూరి రామ కోటేశ్వర రావు, ఎస్ఎంసి చైర్ పర్సన్ సుగుణ కుమారి, సహ ఉపాధ్యా యులు కోటేశ్వరమ్మ, శ్రీసత్యరత్న, చన్న ఉమా మహేశ్వర రావు, మురళధర రావు మరియు సిబ్బంది, నాన్ టీచింగ్ స్టాఫ్ చిరు సత్కారంతో తమ అభినందనలు తెలియ జేశారు.

## ఐటీ వరంలో 'రైతన్న మీ కోసం'



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ గూడూరి ఎరీక్షన్ బాబు సూచనల మేరకు ఐటీ వరం గ్రామంలో "రైతన్న మీ కోసం" కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పొట్ల గోవిందు, ముటుకుల సొసైటీ చైర్మన్ పావులూరి యోగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు ప్రభుత్వ లక్ష్యాలు, భవిష్యత్ ప్రణాళికలు, పంటల అభివృద్ధి చర్యలు, అన్నదాతలకు చేరనున్న లబ్ధి గురించి వివరించారు. అనంతరం అన్నదాత సుఖీభవ వంటి రైతు సంక్షేమ పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. మండల అధ్యక్షులు పొట్ల గోవిందు మాట్లాడుతూ రాబోయే నాలుగు సంవత్సరాల్లో ప్రతి రైతు రాజులా బతికే పరిస్థితులను సృష్టించడం కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కలలగంటున్న స్వర్ణ ఆంధ్ర 2047 దిశగా రాష్ట్ర అభివృద్ధిని ముం దుకు నడిపేందుకు కూటమి కృషి చేస్తోంది. 2047 నాటికి రైతు తలసరి ఆదాయాన్ని రూ.55 లక్షలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఈ ప్రాంత రైతులు ఈ కార్యక్రమానికి మంచి స్పందన తెలిపి, తమ సమస్యలను నాయకులకు తెలియపరిచారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం తీసుకువస్తున్న పథకాలు గ్రామీణ స్థాయిలో మరింత బలోపే తం అవుతాయని నేతలు నమ్మకం వ్యక్తం చేశారు.

## ప్రకృతి వ్యవసాయంతో పండిన కూరగాయలు తింటేనే ఆరోగ్యం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: సంపూర్ణ ఆరోగ్యం కావాలంటే ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలతోనే సాధ్యపడుతుందని మండల కోఆర్డినేటర్ యేమినేని శివకుమారి అన్నారు. మండల లోని ప్రజ్ఞం, కూచినపూడి, బొర్రావారి పాలెం, పల్లపట్ల, అముదా లపల్లి, గ్రామా లలో ప్రకృతి వ్యవసాయం చేసి పండించిన కూరగాయలను సోమవారం నిజాంపట్నం మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా స్టాల్ ఏర్పాటు చేసి అమ్మకాలు జరిపి ంచారు. ఈ స్టాల్ ను సందర్శించి పరిశీలించిన ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురుగు మందుల అవశేషాలు లేని ఆరోగ్యవంతమైన పోషక విలువలు కలిగిన కూరగాయలను పండించడం ప్రకృతి వ్యవసాయం తోనే సాధ్యమన్నారు. ప్రతి రైతు వారి పెరట్లోనే సొంతంగా కూరగాయలను పండించాలని ఆమె తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి సిహెచ్. విజయరాజు, ఏపిఎం మస్తాన్ రావు, హౌసింగ్ ఏఈ లక్ష్మణ నారాయణ, నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి మోదీ శ్రీనివాసరావు, టి ఏ జాఫర్, ప్రకృతి వ్యవసాయ రైతు సుబ్బారావు, కె ఆర్ పి ఎస్ సంధ్యారాణి, పూర్ణ రాధిక, నాగ పద్మజ, రైతులు పాల్గొన్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం నాగుల పాడు గ్రామంలో పలు కుటుంబాలను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం పరామర్శించారు. కొప్పుల కోటయ్య, జ్యోతి సుబ్బులు అనారోగ్యంతో బాధపడుతుండటంతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం వారి వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. ఇటీవల ఆపరేషన్ చేయించుకుని ఇంటి



వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాజీ ఎంపీటీసీ పచ్చవ సింగయ్య ను, కాళ్లకు ఆపరేషన్ చేయి ంచుకు విశ్రాంతి తీసుకుంటున్న మంగమూరి బ్రహ్మయ్య ను, ఇటీవల ఆపరేషన్ చేయించుకుని ఇంటి శాంతి తీసుకుంటున్న మంగమూరి అరుణ, అనారోగ్యంతో ఉన్న వేముల వసంతరావు మాతృమూర్తి లను వారి వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించి ఆరోగ్య విషయమై వాకబు చేశారు. మంత్రి వెంట కరి పరమేష్, పెంట్యాల రామాంజనేయులు, దూళిపళ్ళ సుబ్బారావు, పోతినేని వెంకట రమణయ్య, కరి రవి, మండపల్లి అశోక్, పోతినేని నరేంద్ర, తదితరులున్నారు.




## రైతు చైతన్యం మీకోసం

వెల్లిగండ్ల మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఫిలిప్ఫుఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి సూచనల మేరకు ఈరోజు రైతు చైతన్య మీకోసం కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాల్లో అధికారులు తెలుగుదేశం నాయకులు ముఖ్యంగా మరపుగుంట్ల రైతు సేవ కేంద్రంలో చేపట్టడం జరిగింది ఈ కార్యక్ర మంలో వెలిగేల మండల టిడిపి అధ్యక్షులు కేల కేంద్ర భూపాల్ రెడ్డి మాజీ మండల టిడిపి అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి వ్యవసాయ శాఖ అధికారులు శిల్ప ఈరోజు వెలిగండ్ల కంకణంపాడు పీ నాగులవరం మొగులూరు కొట్టాలపల్లి గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు.

# గ్రామ గ్రామాన రైతన్నా మీ కోసం



హనుమంతునిపాడు మేజర్‌న్యూస్: మండలంలోని సచివాలయాల్లో గ్రామ గ్రామాన రైతన్న మీకోసం కార్యక్రమం వ్యవసాయ అధికారి అధ్యక్షతన నిర్వహించారు మన జాతీయ నాయకుడు ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి కొత్త ఆలోచనలు పంచుకుంటూ మార్పుకు నాంది పలుకుతూ ప్రభుత్వానికి అన్నదాతలు అందరూ తోడ్పాటును ఇవ్వాలని కోరుకుంటూ సచివాలయ సిబ్బంది ద్వారా వారం రోజులపాటు అన్ని గ్రామాలలో రైతన్నా! మీకోసం కార్యక్రమం ప్రారంభించడం జరిగినది అని మండల వ్యవసాయ అధికారి రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ, ఉద్యాన మరియు పశుసంవర్ధక శాఖ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఎనర్జీ అసిస్టెంట్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఒక జట్టుగా ఏర్పడి గ్రామంలోని అందరూ రైతులను వారి ఇంటి వద్ద కలిసి, వారి కోసం ప్రభుత్వం చేసిన పనులను కూలంకషంగా వివరించి రైతుల యొక్క సమస్యలు, సలహాలు, కొత్త ఆలోచనలు స్వీకరించి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు. రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజును చేసేందుకు గౌరవ ముఖ్యమంత్రి తెలియజేసిన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనే ఐదు విధానాలతో ప్రభుత్వం కార్యాచరణ అమలు చేస్తున్నట్లు రైతులకు సచివాలయ సిబ్బంది తెలియజేశారన్నారు.

## పొదిలిలో రైతన్న మీకోసం



పొదిలి, మేజర్‌న్యూస్: రైతన్నల సమస్యల తక్షణ పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం రైతన్న మీకోసం కార్యక్రమం చేపడుతుందని వ్యవసాయ శాఖ అధికారి దేవి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తలమల్ల, వేలూరు, ఉప్పలపాడు, గోగినేని వారి పాలెం గ్రామాలలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 24 నుంచి 29 వరకు వ్యవసాయ అనుబంధ ల సేకల ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు ప్రతి రైతు కుటుంబం ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ శాఖలు, ఉద్యానవన సహాయకులు, గ్రామ పశుసంవర్ధక శాఖ అధికారి, గ్రామ ఇంజనీరింగ్ అసిస్టెంట్, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ ఎనర్జీ అసిస్టెంట్ అధికారి, సొసైటీ అధికారులు ,నీటి సంఘాల అధికారులు ,అభ్యుదయ రైతులు పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమం తర్వాత డిసెంబర్ 3 తేదీన రైతు సేవ కేంద్రంలో వర్క్ షాప్ ని ఏర్పాటు చేసి రానున్న మూడు సీజన్లకు సంబంధించిన ప్రణాళికను తయారు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

## 26న స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి 78వ జయంతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 26వ తేదీన స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి 78వ జయంతి కార్యక్రమాలను ఒంగోలులో నిర్వహించనున్నట్లు కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 10 గంటలకు రాంనగర్ 2వ లైనులోని మాగుంట కార్యాలయంలో స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డిగారి చిత్ర పటానికి పుష్పమాలంకరణ. 10.30కి అభిలాష్ హోటల్ సెంటరులోని స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి విగ్రహానికి పుష్పమాలంకరణ. 11కి రైల్వే స్టేషన్ రోడ్డులో పాత స్టేట్ బాంక్ వద్ద నున్న స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి విగ్రహానికి పుష్పమాలంకరణ. 11.15గంటలకు అద్దంకి బస్టాండ్ సెంటరులోని స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి విగ్రహానికి పుష్పమాలంకరణ. ఈ కార్యక్రమంలో నాగారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, బెజవాడ సురేష్ రెడ్డి పాల్గొననున్నారు. మాగుంట అభిమానులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని సుబ్బరామన్నకి ఘన నివాళులు అర్పించవలసినదిగా కోరారు.

## యామినిశర్మకు ఘన సన్మానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులో రాష్ట్ర బిజెపి నేషనల్ ప్యానలిస్ట్ యామినిశర్మని ఆ పార్టీ నేతలు ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించారు. నెల్లూరులో జరుగుతున్న రాష్ట్ర శిక్షణా కార్యక్రమాలకు వెళ్తూ మార్గమధ్యలో ఒంగోలులో నాగేంద్ర యాదవ్ ఆతిథ్యం ఇవ్వడం జరిగింది. శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కార్యదర్శి బొద్దు నాగలక్ష్మి, బిజెపి అధికార ప్రతినిధి గాయిత్రి, గోగుల మల్లీశ్వరి శారదా ఉన్నారు.





# బండ్లమూడి ఎస్సీ బాధిత కుటుంబాలకు అండగా ప్రభుత్వం

## రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తిమండలం బండ్లమూడి అగ్రవర్ణాల దాడిలో గాయపడిన బాధిత ఎస్.సి కుటుంబాలకు ప్రభుత్వంఅండగా ఉంటుందని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ అన్నారు. సోమవారం చీమకుర్తి మండలం బండ్లమూడి ఎస్.సి కాలనీలో ఇటీవల జరిగిన అగ్రవర్ణాల దాడిలో గాయపడ్డ బాధితులను రాష్ట్ర ఎస్.సి కమిషన్ చైర్మన్ పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్.సి కమిషన్ చైర్మన్ కె.ఎస్ జవహర్ మాట్లాడుతూ బండ్ల మూడి అగ్రవర్ణాల దాడిలోగాయపడ్డ బాధితులను పరామర్శించి ఇక్కడ పరిస్థితులను తెలుసుకొని ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని ఆయన చెప్పారు. దాడిలో గాయపడ్డ ఎస్.సిల కుటుంబంలో ముగ్గరికి నివేశ స్థలాలు, గృహ నిర్మాణాలు మంజూరు చేస్తామని ఆయన చెప్పారు. బండ్లమూడి అగ్రవర్ణా లదాడిలో గాయపడ్డ బాధితులకు న్యాయం అందించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. బండ్లమూడి అగ్రవర్ణాలదాడిలో గాయపడ్డ బాధితులపై పెట్టిన కౌంటర్ కేసులను తొలగించ చాలని ఆయన పోలీసు అధికారులను ఆదేశించారు. గ్రామంలో సామరస్య వాతావరణం కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకో వాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖఅధికారి లక్ష్మణ నాయక్, ఒంగోలు రెవిన్యూ డివిజనల్ అధికారి లక్ష్మీప్రసన్న, చీమకుర్తి తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎమ్మార్పీఎస్ నాయకు లు రుద్ర పోగుసురేష్, వై.కె విశ్వనాథన్, మున్నంగి నాగరాజు, దుద్దు రామకృష్ణ, దున్న సాంబయ్య, వెంకటేశ్వర్లు,తొర్రటి ఆనంద్, శేషంమోషే తదితరులు పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ కరపత్రం ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని రవిప్రియ మాల్ నందు ప్రముఖ పారిశ్రామికవేత్త, జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్ చేతుల మీదుగా సెమీ క్రిస్మస్ కరపత్రాన్ని ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు దళిత హక్కుల పోరాట సంఘం అధ్యక్షులు చప్పిడి రవిశంకర్ మాట్లాడుతూ డిసెంబర్ 11వ తేదీన సాయంత్రం 6 గంటలకు ఒంగోలు ఆర్టీఓ ఆఫీస్ ముందు ఉన్న మదర్ తెరిసా విగ్రహం వద్ద భారీగా సెమీక్రిస్మస్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంది రవిశంకర్‌ని ఆహ్వానించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్రహం, కే. ఏసుదాసు, యస్. ధనరాజ్, సూర్య ప్రకాష్, సిహెచ్ చక్కని, తదితరులు పాల్గొన్నారు.

## తూముల మరమ్మతులను పరిశీలించిన మోరుబోయిన

### తూముల వద్దే నిలబడి సూచనలు



పొమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మోపాడు రిజర్వాయర్ పరిధిలోని బీబీ ఛానల్ తూములు దెబ్బతినడం వల్ల నీటి ప్రవాహం అంతరాయం కలిగిన విషయం తెలుసుకున్న వెంటనే రిజర్వాయర్ సూపర్ వైస్ చైర్మన్ మోరుబోయిన నరసింహారావు సోమవారం రిజర్వాయర్ వద్దకు చేరుకుని పనులను స్వయంగా పర్యవేక్షించారు. తూముల వద్దకు వెళ్లి ఎక్కడ మట్టి బలపరచాలి ఎక్కడ పగుళ్లు మూసివేయాలి, మరమ్మతులు ఎలావేగంగా చేయాలి అన్న అంశాలపై పనివారికి దిశానిర్దేశాలు ఇచ్చి దగ్గర ఉండి మరమ్మతులు చేయించారు. రైతులకు నీరు ఎలాంటి ఆటంకం లేకుండా చేరాలని పనుల్లో ఆలస్యం ఉండకూడదు అని నరసింహారావు స్పష్టం చేశారు.పర్యవేక్షణలో నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ పేరం బాలిరెడ్డి, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లస్కర్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు అన్నదాన సుఖీభవ పథకం మంజూరు చేయండి

టంగుటూరు మేజర్‌న్యూస్: కౌలు రైతులకు అన్నదాన సుఖీభవ పథకం మంజూరు చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయస్వామికి కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి వి, బాల కోటయ్య బృందం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బాల కోటయ్య మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగంలో రెండు లక్షల మంది కవులు రైతులు పంటలు పండిస్తున్నారని తెలిపారు. అన్నదాన సుఖీభవ పథకం ద్వారా కవులు రైతులకు 20 వేల రూపాయలు పెట్టుబడి సాయం చేస్తానని ఎన్నికల ముందు వాగ్దానం చేసిందని గుర్తు చేశారు. ఖరీఫ్ సీజన్ దాటి రవి సేజన ప్రారంభమై రెండు నెలలు అవుతున్నా ఎటువంటి సాయం లేదని తెలిపారు. ఆర్.బి.ఐ నిబంధన మేరకు కౌలు రైతుకు రెండు లక్షల వరకు హామీలేని పంట రుణాలు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి.సాల్మన్, వి, మోజెస్, కే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అవులూరి కోటేశ్వరరావు మృతికి నివాళులర్పించిన పలువురు నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: టిడిపి రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద సోదరుడు,టిడిపి సీనియర్ నాయకులు, రైతు సంఘం నాయకులు, కంబాలపాడు మాజీ సర్పంచ్ ఆవులూరి కోటేశ్వర్రావు సోమవారం కన్నుమూశారు. ఆయన పార్థివదేహాన్ని మండలంలోని కంబాలపాడు ఆయన నివాసంలో పలువురు నాయకులు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు . ఆవులూరి కోటేశ్వరరావు కు నివాళులర్పించిన వారిలో టిడిపి నాయకులు తదితరులు ఉన్నారు.

## హింస లేని సమాజం కోసం సమైక్య ఉద్యమాలు సాగాలి

### – డాక్టర్ ఎన్.ఉదయిని పిలుపు–



ఒంగోలు, మేజర్‌న్యూస్: సమాజంలో రోజురోజుకీ మహిళలు, చిన్నారులపై పెరుగుతున్న హింసను అరికట్టేందుకు పాలకులు చిత్తశుద్ధితో ప్రయత్నాలు చేయాలని, మహిళా ప్రజా సంఘాలు సమైక్య ఉద్యమాలు సాగించాలని బెతూన్ నర్సింగ్ హోమ్ వైద్యులు డాక్టర్ ఎన్.ఉదయిని పిలుపునిచ్చారు. నవంబర్ 25 న అంతర్జాతీయ హింసా వ్యతిరేక దినోత్సవం నుండి డిసెంబర్ 10న మానవ హక్కుల దినోత్సవం వరకు అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో జరుగుతున్న హింసా వ్యతిరేక ప్రచారోద్యమ కరపత్రాలను సోమవారం డాక్టర్ ఉదయిని ఆవిష్కరించారు. మహిళల హక్కులన్నీ మానవ హక్కులేనని ఐక్యరాజ్యసమితి డిసెంబర్ 10వ తేదీని మానవ హక్కుల దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, ఐద్వా నాయకురాళ్ళు జి ఆదిలక్ష్మి, బి.రాజ్యలక్ష్మి, కె.రాజేశ్వరి, పి. నాగేశ్వరి పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# జాతీయ రహదారులకు భూసేకరణ చేయాలి: కలెక్టర్

**సూర్య ప్రతినిధి బాపట్ల**

జాతీయ రహదారుల ప్రాజెక్టు పనులకు భూసేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం, జాతీయ రహదారుల పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ స్థానిక కలెక్టరేట్ లోని వీక్షణ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాపట్ల జిల్లా లో వెళ్లే జాతీయ రహదారులు 544జి,167ఎ,16,544డి ప్రాజెక్టు పనులను పూర్తి చేయుటకు కావలసిన భూసేకరణలో ఉండే కోర్టు సమస్యలను త్వరితగతిన పరిష్కరించి జాతీయ రహదారుల పురోగతిని మెరుగుపరిచే విధంగా అధికారులు పనిచేయాలని ఆయన అన్నారు. బాపట్లలో రైల్వే ట్రాక్ ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు కావలసిన భూసేకరణ విషయమై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆరా తీశారు. భూ సేకరణకు సంబంధించి రెవిన్యూ అధికారులు, రైల్వే అధికారులు సంయుక్తంగా స్థల పరిశీలన చేసి నివేదిక అందజేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్




ఏర్పాటుకు అదనంగా 2.53 ఎకరాల భూమి కొరకు ప్రతిపాదన పంపాలని జిల్లా కలెక్టర్ రైల్వే అధికారులకు సూచించారు. చుండూరు మండలం మోదుకూరు, చుండూరు వద్ద లెవెల్ క్రాసింగ్ పనులను వేగవన్నం చేయాలని ఆయన అన్నారు. బాపట్లలో రైల్వే స్టేషన్ పరిసరాల అభివృద్ధికి సంబంధించి స్థల సేకరణ విషయంలో పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని ఆయన రైల్వే అధికారులకు తెలిపారు. బాపట్ల జిల్లాలో ప్రవహించే ఈస్ట్ తుంగభద్ర డ్రైన్, రొంపెరు రైట్ అర్మ్, సాఖీ డ్రైన్, గుంటూరు ఛానల్, గణపవరం స్వామి డ్రైన్, నల్లమడ డ్రైన్ ఆధునీకరణ పనులలో సమస్యలను అధిగమించి పనులు వేగవంతం చేయాలని, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ డ్రైనేజీ శాఖాధికారులకు పలు సూచనలు చేశారు. బాపట్ల జిల్లాలో దారిద్య రేఖకు దిగువన ఉన్నటువంటి లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను కేటాయింపుకు స్థల సేకరణలో తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ జిల్లా కలెక్టర్ కార్యాలయ ల్యాండ్ సెక్షన్ సూపరెంటెంట్ కు తగు సూచనలు చేశారు. జిల్లాలోని బాపట్ల, చీరాల, అద్దంకి, రేపల్లె మండలాల్లో సేవేజ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు స్థల సేకరణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్డీవోలకు సూచించారు. జిల్లాలో సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు, పలు మండలాల్లో అభివృద్ధి పనులకు సంబంధించి స్థల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు పలు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, ల్యాండ్ ఎక్విజిషన్ సెక్షన్ సూపరెంటెంట్ శ్రీలక్ష్మి, వీక్షణ సమావేశం ద్వారా బాపట్ల, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారులు గ్లోరియా, చంద్రశేఖర్, అద్దంకి, జె పంగులూరు, చీరాల, పర్చూరు, కారంచేడు తాహసిల్దార్లు, జాతీయ రహదారులు మరియు రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 16 లక్షల నిధులతో సీసీ డ్రెయిన్ పనులకు శంకుస్థాపన

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు పంచాయతీలో 16 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సి.సి డ్రైన్ పనులకు ఎమ్మెల్యే సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షే మ పథకాలను పరుగులు పెట్టిస్తున్న నాయకుడు ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్రానికి అదృష్టమని,75 ఏళ్ల వయస్సులో కూడా పరిశ్రమలు తీసుకురావడానికి, యువతకు అవకాశాలు సృష్టించడానికి చంద్రబాబు ఎంతో శ్రమిస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో పంచాయ తీల్లో ఎటువంటి మౌలిక వసతులు కల్పించలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంచాయతీల్లో మౌలిక వసతుల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులను విడుదల చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యేకి గ్రామస్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాతో ఘన సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో కరేడు గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆదాము, పార్టీ నాయకులు పోలుబోయిన శ్రీను, బాల మురళి, రాంబాబు రమణ,వెంకట్రావు వెంకట్రా మిరెడ్డి, రేగలగడ్డ తేజ కన్నా ప్రసాద్,పామంజి రామదాసు, కూటమి పార్టీ నేతలు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.



## మినిక్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మన్నేటి కోట రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మినిక్ రెస్టారెంట్ ను శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెస్టారెంట్‌కు వచ్చే కస్టమర్లకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని, వ్యాపారం దినది నాభివృద్ధి చెందా లని ఆకాంక్షించారు. ముందుగా ఎమ్మెల్యేకి రెస్టారెంట్ని ర్వాహకులు దారా జయచంద్ర ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఉలవపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు గిరి, అమరనేని రాములు,పోలుబోయిన శ్రీనివాసులు, అమ్మన బ్రోలు రమేష్,గోత్తుల రామారావు, జనార్ధన్, గంట కృష్ణ, చింతల సింగయ్య,మాధవ, కిరణ్, బడితల శివప్ర సాద్, దా సరి వెంకట్రావు,వెంకటరామిరెడ్డి, జాజుల రవి, చలపతి, వెంకటరామరాజు,కరీం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి - ఆధ్యాత్మికతకు ప్రభుత్వం కట్టుబడి

పామూరు, మేజర్‌న్యూస్: అభివృద్ధి ఆధ్యాత్మికతకు టిడిపి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. హుస్సేనీ మస్జిద్ హుస్సేనియా మదరస శంకుస్థాపన సోమవారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల ఆధ్యాత్మిక, విద్యా అవసరాలు తీర్చే దిశగా టిడిపి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. హుస్సేనీ మస్జిద్, హుస్సేనియా మదరసలు చిన్నారుల ఆధ్యాత్మిక విద్యాభివృద్ధికి, సమాజ శ్రేయస్సుకు మరో పెద్ద బలం కానున్నాయి అన్నారు. అభివృద్ధిలో ప్రతి వర్గం భాగస్వామి కావాలని మా ఆకాంక్ష అని పేర్కొన్నారు. శంకుస్థాపన కార్యక్రమంలో టిడిపి పామూరు మండల మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు,టిడిపి



ముస్లిం మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ గౌస్ బాషా, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), గుంటుపల్లి శ్రీనివాసులు,యిర్రి కోటిరెడ్డి, షేక్ షంషూర్,పత్తు మస్తాన్,మోబినా మౌలాలి, కావేరి రసూల్, ముస్లిం పెద్దలు, మత గురువులు తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ ప్రమాణాలపై నైపుణ్యం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: దీక్షారంభ్ కార్యక్రమం లో భాగంగా డా. ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, బాపట్లలో పూర్వ విద్యార్థిని కుమారి సుచరిత గారి తో ప్రత్యేక ఆన్‌లైన్ సంభాషణను నిర్వహించారు. ఆహార పరిశ్రమలో 13 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగిన ఆమె, దేశ-విదేశాల్లో ఆహార తయారీ, ప్రాసెసింగ్, క్వాలిటీ కంట్రోల్, ఆడిటింగ్, మరియు రెగ్యులేటరీ కంప్లయెన్స్ రంగాలలో విశేష సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె ఫుడ్ టెక్నాలజీలో ఉన్న ఉద్యోగ అవకాశాలు, పరిశ్రమలో పెరుగుతున్న డిమాండ్, మరియు విద్యార్థులు అభివృద్ధి చేసుకోవలసిన నైపుణ్యాల గురించి వివరించారు. ముఖ్యంగా ఫస్సై, హెచ్ సీసీపీ, జి ఎఫ్ ఎస్ ఐ, యూఎస్ ఎఫ్ డి ఏ, ఫస్మా వంటి అంతర్జాతీయ ప్రమాణాలపై నైపుణ్యం పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులకు విశాలమైన వృత్తి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఆహార భద్రతా ఆడిటర్‌గా ఎదగాలంటే అవసరమైన సర్టిఫికేషన్లు, డాక్యుమెంటేషన్ నైపుణ్యాలు, మరియు ఇండస్ట్రీలో ప్రాక్టికల్ అనుభవం యొక్క ప్రాధాన్యతను ఆమె ప్రత్యేకంగా చెప్పారు. దేశం మాత్రమే కాకుండా విదేశాల్లో కూడా ఫుడ్ టెక్నాలజిస్టులకు మంచి అవకాశాలు ఉన్నాయని ఆమె ప్రేరణాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో వృత్తిపరమైన అవగాహనను పెంచడమే కాక, వారి భవిష్యత్ ప్రణాళికలకు స్పష్టతను కలిగించడం ద్వారా ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.

## పిజిఆర్ఎస్ సమస్యలు పరిష్కారం చేయాలి: కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీదారులు అందజేసిన సమస్యల అర్జీల ను పరిశీలించి పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని పిజి ఆర్ ఎస్ హాల్ నందు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీదారులు సమస్యల అర్జీలను కలెక్టర్ కు అందజేశారు కలెక్టర్ అర్జీలను పరిశీలించి సంబంధిత శాఖలకు పంపించి పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీ దారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకొని పరిష్కారం చూపాలన్నారు. పరిష్కారం చేయలేని అర్జీలు సంబంధించి ఎందుచేత అర్జీలు పరిష్కారం కాలేదన్న సమాచారాన్ని అర్జీదారులకు ఫోన్ ద్వారా గాని వాట్సాప్ ద్వారా అర్జీదారునికి తెలియజేయాలన్నా రు. తొలిసారిగా పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు వస్తే అధికారులు స్పందించి వారి అర్జీని పరిష్కరించాలన్నారు. ప్రజలు ఎవరైనా రెండు



పర్యాయాలు దాటి అర్జీలు ఇస్తే నమోదు సమయంలోనే వారి ఆధార్ కార్డు అనుసంధానంతో పింక్ స్లిప్ ధ్రువీకరణ పత్రం వస్తుందన్నారు. పింక్ స్లిప్ వస్తే వారి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, తదుపరి తక్షణమే పరిష్కార మార్గం చూపాలన్నారు. అధికా రులంతా మీ పరిధిలోకి వచ్చిన అర్జీని నాణ్యతతో తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డిఓ పి. గ్లోరియా, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులకు ఆర్థిక సాయం

వేటపాలెం, మేజర్‌న్యూస్: బండ్ల బాపయ్య విద్యా సంస్థల పూర్వ విద్యార్థి కొత్తపల్లి వంశీ (జాంబియా-ఆఫ్రికా), శ్రీమతి లక్ష్మి పద్మజ తరపున, వారి అమ్మమ్మ కీ.శే చెరుకూరి చెంచమ్మ, తాతమ్మ కీ.శే చెరుకూరి సుబ్బమ్మ పేరున బండ్ల బాపయ్య జూనియర్ కాలేజీలో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు రూ.60,000 ఆర్థిక సహాయం అందించారు. సహాయాన్ని సంస్థల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ చల్లా వాసుదేవరావు స్వీకరించారు. వంశీ తరపున ఏ వో రాజశేఖరబాబు సమన్వయం చేశారు. విద్యా సంస్థల తరపున చల్లా వాసుదేవరావు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.



## కుమారి మన్నేపల్లి లక్ష్మీవర్షిణిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఉగ్ర

సిఎస్ పురం,మేజర్ న్యూస్,.సిఎస్ పురం పట్టణానికి చెందిన మండల టిడిపి సీనియర్ నాయకులు,యువనేత మన్నేపల్లి రవికుమార్ శ్రీమతి విజయలక్ష్మి దంపతుల కుమార్తె కుమారి లక్ష్మీవర్షిణి పుష్పాలంకరణ వేడుకల్లో ఆదివారం కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొని కుమారి లక్ష్మీవర్షిణిని ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి వెంట బొబ్బూరిరమేష్, మన్నేపల్లి శ్రీనివాసులు, బోయినరాయుడు,పలువురు టిడిపినాయకులు,అభిమానులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమానికి ఎంతైనా ఖర్చు చేస్తాం

## ఎమ్మెల్యే ఇంటూరి



ఉలవపాడు మేజర్‌న్యూస్: మండలంలోని పెదపట్టపు పాలెంలో రైతన్నా మీకోసం కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం పాల్గొన్నారు. రైతుల ఇళ్లకు వెళ్లి,ఈ ఏడాదిన్నర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అమలు చేసిన పథకాలను కరపత్రాల రూపంలో వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడు తూ గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం ఇప్పటికే రెండు విడతలుగా, అన్నదాత సుఖీభవ పథకం నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు.రైతు రథం పథకం ద్వారా ట్రాక్టర్లు పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు.గత వైసిపి ప్రభుత్వంలో రైతు భరోసా క్రింద 20వేలు ఇస్తామని చెప్పి రెండుమూడు విడతల్లో కేవలం 13,500 మాత్రమే ఇచ్చారని విమర్శించారు. జగన్మోహన్‌రెడ్డి రైతులను పూర్తిగా గాలికి వదిలేయడంతో వ్యవ సాయరంగం సంక్షోభంలోకి వెళ్లిందన్నారు.అలాగే వేట విరామ సమయంలో మత్స్యకారులకు వైసిపి ప్రభుత్వం 10వేలు మాత్రమే ఇవ్వగా, చంద్రబాబు నాయుడు మత్స్యకార సేవ పేరుతో,ఆ మొత్తాన్ని రెట్టింపు చేశారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో రైతులను ఇబ్బంది పెట్టిన విషయాన్ని ఎవరూ మర్చిపో లేరని, తమ ప్రభుత్వంలో ఎక్కువగా మేలు జరుగుతున్న విషయాన్ని రైతులే స్వయంగా చెబుతుంటే ఆనందంగా ఉందని ఎమ్మెల్యే చెప్పారు. నియోజకవర్గంలో కుంటలు చెరువుల పటిష్టత,పంట కాలువల మరమ్మ తులపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు రైతుల కోసం ప్రవేశపెడుతున్న పథకాలు, సబ్సిడీలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాల్లో సమస్యలను తన దృష్టి కి గాని,అధికారుల దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధకశాఖ ఏడి జి.సురేష్ నాయుడు, వ్యవసాయ శాఖ ఏడి కె.వి శేషారెడ్డి, ఫిషరీస్ డిపార్ట్మెంట్ ఏ.డి శాంతి, మండల వ్యవ సాయాధికారి విజయ్ కుమార్,కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# రైతుసంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం

## రైతన్నా మీకోసంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

సిఎస్ పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతుసంక్షేమం లక్ష్యంగా అన్నదాతకు అండగా రైతులకోసం ప్రత్యేక కృషిచేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు.రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో సోమవారం మండలంలోని ఉప్పలపాడు,సిఎస్ పురం,కంభంపాడు గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రైతులతో సమావేశమై రైతును రాజుగా చేయాలని కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ రూపొందించినట్లు అన్నారు.అదేవిధంగా ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నట్లు, చిరుదాన్యాల సాగుకు ప్రకృతి వ్యవసాయం అమలు చేయాలని వ్యవసాయానికి సాంకేతికతను ఉపయోగించి అగ్రిటెక్ ప్రోత్సహిస్తున్నట్లు అదేవిధంగా ఎమ్ఎస్ఎంఇలో ఫుడ్ ప్రాసీసింగ్ యూనిట్లు నెలకొల్పుతున్నట్లు ప్రభుత్వం పంటకు గిట్టుబాటు ధర కల్పించి మద్దతుధర చెల్లించి కొనుగోలుకు ప్రత్యేకకృషి చేస్తున్నట్లు పాడిపశు రైతుల ఆర్థిక సంక్షేమానికి కృషిచేస్తున్నట్లు రైతులకు వ్యవసాయ పథకాలు ప్రవేశపెట్టి అమలుచేసి రైతులను రారాజులుగా తీర్చిదిద్దాడానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలుచేస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. ఈసందర్భంగా వ్యవసాయ రంగంలో పథకాలు గురించి ఏడిఏ జైనులుద్దీన్ రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి,వ్యవసాయ అధికారులు, మండల టిడిపి కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలి

## ఇద్దరికి కారుణ్య నియామకాలను అందించిన కలెక్టర్ రాజాబాబు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ సర్వీసులో చేరిన వారు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్ట పరిహారం, కారుణ్య కోటా కింద ఉద్యోగాలు పొందిన ఇద్దరికి సోమవారం గ్రీవెన్స్ హాలులో ఆయన నియామకపత్రాలను అందించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద నమోదైన కేసులో బాధితుడు మాగులూరి రవికుమార్ చనిపోవడంతో అతని భార్య సలోమికి, రోడ్లు భవనాల శాఖలో వర్క్ ఇన్స్పెక్టర్గా పనిచేస్తున్న గురవయ్య చనిపోవడంతో ఆయన కుమారుడు భార్గవ్‌కు ఉద్యోగాలు లభించాయి. విధుల నిర్వహణలో నైపుణ్యం పెంచుకొని ఉన్నత స్థానాలకు ఎదిగేలా పనిచేయాలని వీరికి కలెక్టర్ సూచించారు. దళిత నేత నీలం నాగేంద్రరావు కృషితో సలోమికి ఈ ఉద్యోగం లభించింది. ఆయన సమక్షంలో కలెక్టర్ పి. రాజాబాబు సలోమికి నియామకపత్రాన్ని అందజేశారు.


## జిల్లా పోలీసు 'మీకోసం'కు 63 ఫిర్యాదులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'మీకోసం' కార్యక్రమానికి 63 ఫిర్యాదులు అందాయి. మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, పోలీస్ అధికారులు నిర్వహించిన మీసంలో అర్జీదారుల నుండి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులను పోలీస్ అధికారులు స్వీకరించి వారితో మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సవివరంగా అడిగి తెలుసుకున్నారు. అందిన ప్రతి పిర్యాదుపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వర పరిష్కారం కల్పిస్తామని బాధితులకు భరోసా కల్పించారు. అదే విధంగా అందిన ఫిర్యాదుల వివరాలను సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియజేసి, త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, కనిగిరి సీఐ ఖాజావలి, వై.పాలెం సీఐ కె.అజయ్ కుమార్, పొదిలి సీఐ యం.రాజేష్ కుమార్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి కోసం సబ్సిడీతో రుణ సదుపాయం : కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి ఉపాధి సృష్టి పథకం కింద వ్యక్తులు, స్వయం ఉపాధి కోసం కొత్త సూక్ష్మ, చిన్న పరిశ్రమలను ప్రారంభించడానికి సబ్సిడీతో కూడిన రుణం పొందవచ్చని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. ప్రధానమంత్రి ఉపాధి సృష్టి పథకం కింద లబ్ధిదారులకు మంజురైన రెండు కారు యూనిట్లను సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, లబ్దిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి ఉపాధి సృష్టి పథకం కింద వ్యక్తులు, స్వయం ఉపాధి కోసం కొత్త సూక్ష్మ, చిన్న పరిశ్రమలను ప్రారంభించడానికి సబ్సిడీతో కూడిన రుణం పొందవచ్చని, వ్యక్తిగత వ్యాపారులకు మొత్తం పెట్టుబడిలో 35 శాతం సబ్సిడీ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. అర్హులైన లబ్దిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి నారాయణ, లబ్దిదారులు, డిఆర్డిఎ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ముండ్లమూరులో రైతన్న మీకోసం



ముండ్లమూరు మేజర్‌న్యూస్: మండలంలోని మండల కార్యాలయం నందు సచివాలయ సిబ్బందికి ' రైతన్నా – మీకోసం' కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్ మాట్లాడుతూ రైతులందరికీ ప్రభుత్వం ద్వారా అందే ప్రతి పథకం గురించి అవగాహన కల్పించి రైతులకు లబ్ది చేకూర్చడం కొరకు ప్రభుత్వం వారు చేపట్టిన ఈ 'రైతన్నా! మీకోసం' కార్యక్రమమును సిబ్బంది అందరూ కలిసి బాధ్యతగా నిర్వహించాలని తెలియజేశారు. కృషీ విజ్ఞాన కేంద్రం – దర్శి కో – ఆర్డినేటర్ రమేష్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ పథకాల గురించి పూర్తిగా తెలుసుకొనుటకు ఎ. పి ఎయిమ్స్ అనే ఒక యాప్ ను రూపొందించారని, దాని గురించి రైతులకు అవగాహన కల్పించడం వలన రైతులే నేరుగా విషయాలను తెలుసుకునే అవకాశం ఉందని తెలియజేశారు. మండలంలోని రైతు సేవా కేంద్ర సిబ్బంది అందరూ తమ గ్రామాలలోని రైతులకు ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమును చేరవేయాలని , నవంబరు 24 నుండి నవంబర్ 29 వరకు ఈ కార్యక్రమం నిర్వహించాలని మండల వ్యవసాయాధికారి ఏ.తిరుమలరావు తెలియజేశారు. అనంతరం గ్రామాలలోని రైతుల వద్దకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గురించి తెలియజేసి ,ఏపీ ఎయిమ్స్ యాప్ ను ఎలా వాడాలో %శ్రీ%వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు లక్ష్మీ నారాయణ, ఎంపీడీఓ శ్రీదేవి, గ్రామ వ్యవసాయ, ఉద్యానవన సహాయకులు, రెవెన్యూ అధికారులు, గ్రామ పశు సంవర్ధక సహాయకులు, ఎనర్జీ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్

## 172 అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యలను త్వరితగతిన, సమర్ధవంతంగా పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ వేదికను ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. నియోజకవర్గ ప్రజల ఫిర్యాదుల పరిష్కారం కోసం అమరావతి గ్రౌండ్స్‌లో సోమవారం ఎమ్యెల్యే ప్రజా దర్బార్‌ను ఏర్పాటుచేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను ఎమ్మెల్యే స్వయంగా స్వీకరించి మొత్తం 172అర్జీలను ఆన్లైన్ నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపించారు.ప్రజల నుంచి వచ్చిన ఆర్జీలను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ముఖ్యంగా రెవిన్యూ, ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, విద్యుత్ సమస్యలకు సంబం ధించిన అర్జీలు అధికంగా వచ్చినట్లు తెలిపారు. సంబంధిత శాఖల వారికి వెంటనే పంపించి, త్వరిత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

**మండలాల వారీగా అందిన అర్జీలు:** హనుమంతునిపాడు మండలం 30, వెలిగండ్ల మండలం14, సీఎస్‌పురం మండలం21, పిసిపల్లి మండలం 31, పామూరు మండలం 09,కనిగిరి మండలం 30, కనిగిరి అర్బన్ (మునిసి పాలిటి) 37 అర్జీలు రావడం జరిగింది.ఈ ప్రజా వేదికలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## ప్రతీ అర్జీకు శాశ్వత పరిష్కారం చూపాలి

### 'మీకోసం'లో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు ఆదేశం





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజల సమస్యల పరిష్కారంకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చిన అర్జీలను సకాలంలో, గడువులోగా నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కుమార్, జాన్సన్, విజయజ్యోతి, కళావతిలతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చిన అర్జీలను సకాలంలో, గడువులోగా నాణ్యతతో పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అండర్-14 యోగా రాష్ట్రస్థాయి విజేత ప్రకాశం

### జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన నాయపాము శృతి



పంగులూరు, మేజర్‌న్యూస్: 69వ స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి యోగ పోటీల్లో అండర్ -14 బాలికల విభాగంలో రాష్ట్రస్థాయి విజేతగా ప్రకాశం జిల్లా నిలిచింది. జిల్లాకు చెందిన నాయపాము శృతి ప్రథమ స్థానాన్ని సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. మండలంలోని చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి యోగాసన పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. రెండవ రోజైనా సోమవారం సాయంత్రం అండర్-14, అండర్-17 సంబంధించిన పోటీల్లో బాలికల విభాగంలో విజేతలను నిర్వాహకులు ప్రకటించారు. మరో రెండు రోజులు పాటు అండర్ -19 విభాగంలో యోగ పోటీలు జరుగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందలూరు గిరిజ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు అందజేశారు. అండర్ -14 ట్రెడిషనల్ యోగా బాలికలకు భాగంలో నాయపాము శృతి (ప్రకాశం) మొదటి స్థానం సాధించి, జాతీయస్థాయి యోగా పోటీలకు ఎంపికైంది. కృష్ణా జిల్లాకు చెందిన జి. శ్రావణి రెండవ స్థానం, చిత్తూరు జిల్లాకు చెందిన కే.తేజశ్రీ మూడవ స్థానం సాధించారు. అండర్ -14 ట్రెడిషనల్ యోగ విభాగంలో బాలులకు సంబంధించి కృష్ణా జిల్లాకు చెందిన సురేంద్ర మొదటి స్థానం సాధించి ,జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాడు. గుంటూరు జిల్లాకు చెందిన కౌశిక్ రెండవ స్థానం, వెస్ట్ గోదావరి జిల్లాకు చెందిన ఆర్.విక్రమాదిత్య మూడో స్థానం సాధించారు. అండర్ -17 ట్రెడిషనల్ బాలుర విభాగంలో ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన క్రాతిక్ రామ్ మొదటి స్థానం, గుంటూరు జిల్లాకు చెందిన కే.సంపత్ రెండవ స్థానం, విశాఖపట్నం కు చెందిన కే. దేవాష్ మూడో స్థానం సాధించారు. అండర్ 14 ఆర్టిస్టిక్ యోగ ఫైర్ బాలికల విభాగంలో ప్రకాశం జిల్లాకు చెందిన కుంచాల హెప్సిబా, నాయపాము శృతి మొదటి స్థానం సాధించారు. ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన పి. హాసిని, ఎం. శ్రీవల్లి రెండవ స్థానం, అనంతపురం జిల్లాకు చెందిన కే.మోక్షిత, కే మోహితలు మూడవ స్థానం సాధించారు. అండర్ - 17 రిథమికు యోగ ఫైర్ బాలికల విభాగంలో విశాఖపట్నంకు చెందిన వాసవి, కౌసల్య మొదటి స్థానం, ప్రకాశం జిల్లాకి చెందిన భవ్య శ్రీ, లిఖిత రెండవ స్థానం, ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన జంగిలాబి, పావని మూడవ స్థానం సాధించారు. అండర్-17 రిథమికు యోగా ఫైర్ బాలుర విభాగంలో కర్నూలు జిల్లాకు చెందిన తులసి సాయి, షాహిద్ అఫ్రిద్ మొదటి స్థానం, కడప జిల్లాకు చెందిన ప్రశాంత్, లక్ష్మిత్ రెండవ స్థానం, ప్రకాశం జిల్లాకు చెందిన మహేష్, మిల్లన్ మూడవ స్థానం సాధించారు. అండర్ 17 ట్రెడిషనల్ యోగ బాలికల విభాగంలో వెస్ట్ గోదావరి కి చెందిన భవాని చౌదరి మొదటి స్థానం,ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన చైత్ర శివ వాసుకి రెండవ స్థానం , అనంతపురం జిల్లాకు చెందిన భరణి మూడవ స్థానం సాధించారు. విజేతలకు అధికారులు, ప్రజాప్రతినిధులు బహుమతుల అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పి.సింగారావు, ఎంపీడీవో కే. స్వరూప రాణి, ఎస్సై వినోద్ బాబు, మండల విద్యాశాఖ అధికారి వీరాంజనేయులు, అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వడ్డవల్లి వీరనారాయణ, పెంట్యాల రామలింగస్వామి,మాజీ జెడ్పిటిసి కరి సుబ్బారావు, పాఠశాల రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు తాతయ్య, మురకొండ సుబ్బారావు, హనుమంతరావు, పూర్ణచంద్రరావు, ఊర్మిళాదేవి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ లక్ష్మి, రాజ్ కుమార్, సుబ్బయ్య పాల్గొన్నారు.

## పోలేరమ్మతల్లిని దర్శించుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు



హనుమంతునిపాడు మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సీతారాంపురం (తురకపల్లి) ఎస్సీకాలనీలో శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి రజని దంపతులు మరియు మండల నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము వెంకటేశ్వరరెడ్డి కందుల వెంకటసుబ్బారెడ్డి గాయం రామిరెడ్డి చీకటి వెంకటసుబ్బయ్య దేవి రెడ్డి శ్రీనివాసరెడ్డి కూడలి అరుణ దశరథ పాపా బత్తిని కాశయ్య అబ్దుల్ గ్రామ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## భార్య వేధింపులపై ఎస్పీకి భర్త ఫిర్యాదు



వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం దేశాయిపేటకు చెందిన కర్ల రాఘవేంద్ర అలియాస్ బాబు తమ భార్యను లైంగికంగా వేధించాడని ఆరోపణలపై బాధితురాలి భర్త సజ్జా హరికృష్ణ సోమవారం జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్‌కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా హరికృష్ణ దంపతులు మీడియాతో మాట్లాడుతూ రాఘవేంద్ర తరచూ ఒత్తిడి తెచ్చి, బెదిరింపులకు దిగుతుండేవాడని, ఏ రూపంలోనూ తన భార్య లొంగకపోవడంతో ఇటీవల అకారణంగా గొడవపెట్టుకుని తమపై దాడి చేశాడని తెలిపారు. వారి ఫిర్యాదుపై పోలీసులు విచారణ ప్రారంభించినట్టు సమాచారం.

## స్నేహహస్తం ఆధ్వర్యంలో భోజన వసతి



కనిగిరి,మేజర్‌న్యూస్:పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో షేక్ బారహిమాం మాజీ వైస్ సర్పంచ్ (తాళ్లూరు) మొదటి వర్ధంతి సందర్భంగా స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుమారుడు రహీం భాష ప్రభుత్వ ఆసుపత్రిలోని పేదలకు భోజన సౌకర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సుధీర్ బాబు మాట్లాడుతూ షేక్ బారహిమాం వర్ధంతి సందర్భంగా వారి కుమారులు పేదలకు భోజన సౌకర్యం కల్పించడం అభినందనీయమని, ఇలానే ప్రతి ఒక్కరూ వారి కుటుంబంలోని శుభ లేదా స్మరణీయ సమయంలో పేదలను గుర్తించుకొని వారికి సేవ చేసే సంకల్పాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రహీం భాష,కాజా రహంతుల్లా,ఫకీర్ భాష,ఖాసీం వలి ,ప్రభుత్వ వైద్య సిబ్బంది ,స్నేహ హస్తం సభ్యులు కాసిం పీరా, మీరా మొహిద్దిన్, గోపిశెట్టి బాల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నా మీకోసం వారోత్సవాలను శ్రద్ధతో నిర్వహించండి



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: రైతన్న మీకోసం వారోత్సవాలపై గ్రామ స్థాయి బృందాలకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయం నందు వ్యవసాయ అధికారి పోతినేని వెంకట్రావు అధ్యక్షతన తాసిల్దార్ కే. ప్రవీణ్ కుమార్ ఎంపీడీవో తేళ్ల రవికుమార్ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయుటకు తీసుకోవాల్సిన వివిధ అంశాలను గురించి వివరించారు. రైతు సేవా కేంద్రం ఇంచార్జిగా ఉన్న వ్యక్తి టీమ్ లీడర్ గా ఏడు మందితో ఒక బృందముగా ఏర్పాటు చేయబడినవారు ప్రతి రోజూ మూడు గృహాలు ఒక క్లస్టర్‌గా ఒక్క రోజులో ముప్పై క్లస్టర్లు సందర్శించాలి, ప్రతి రైతుకు వ్యవసాయం, విత్తనాలు, ఎరువులు, పంటలు ఎంపిక, దిగుబడి, క్రిమిసంహారక మందులు, వ్యవసాయ పనిముట్లు, మార్కెటింగ్, వాతావరణ అంశాలు, రైతు ప్రయోజన పథకాలు వివరంగా తెలపాలి. ముఖ్యమంత్రి గారి సందేశ పత్రాన్ని అందజేసి అందులోని పంచ సూత్రాలు మరియు పలు ముఖ్య అంశాలను తెలియజేయునది నవంబర్ 24 నుండి 29 వరకు నిర్వహించాలి. ఈ కార్యక్రమంలో అందరు అగ్రికల్చర్ హార్టికల్చర్ యానిమల్ హస్బెండ్రీ అసిస్టెంట్స్ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ ఎనర్జీ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబాన్ని 'స్వామిత్వ' సర్వే చేయాలి

కొత్తపట్నం, మేజర్ న్యూస్: ప్రతి కుటుంబాన్ని స్వామిత్వ సర్వే చేయాలని ఎంపీడీవో శ్రీకృష్ణ అన్నారు. సోమవారం మడనూరు గ్రామంలో సోమిత్వ గ్రామసభ ఏర్పా టు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబాన్ని స్వామిత్వ సర్వే చేయడం జరిగింది. వారందరికీ ఇంటి యాజమాన్యపు హక్కును ఇవ్వాలి, దానితోపాటు ప్రతి ఇంటికి తూర్పు, పడమట, ఉత్తరం, దక్షణం హద్దులు అన్ని కరెక్ట్‌గా ఉన్నాయా కొలతలు వారు అనుకున్నట్టే ఉన్నాయా అనే దానిపై ప్రజలతో మమేకమై మాట్లాడటం జరిగింది. డిప్యూటీ ఎంపీడీవో వేణుగోపాల కృష్ణ మూర్తి మాట్లాడుతూ స్వామిత్వ సర్వే లో పత్రాలు పొందిన ప్రతి కుటుంబా సభ్యులు కు సచివాలయ సిబ్బంది 9(2) నోటీసు పత్రాలు ఇచ్చి మీటింగ్ పిలవడం జరిగింది.ఈ పత్రాలు ప్రకారం ప్రతి ఒక్కరికి హద్దులు కరెక్ట్‌గా ఉన్నాయి లేవా మీరే చూసి ఏ విషయం మాకు చెప్పాలని చెప్పి మాట్లాడటం జరిగింది. వాయల బాలాజీనాథ్ (సెక్రెటరీ) శేషమ్మ సెక్రెటరీ 2మేకల జకరయ్య బత్తుల శ్రీనివాసరెడ్డి బత్తుల శివరాం షేక్ ఖాసిం మనం(శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



# చట్టపరిధిలో విచారించి అర్జీలు పరిష్కరిస్తాం: ఎస్పీ

సూర్య ప్రతినిధి బాపట్ల



చట్ట పరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగా అర్జీలు పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ అర్జీదారులకు భరోసా కల్పించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన 62 మంది అర్జీదారులు కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు, ఇతర పలు సమస్యలను జిల్లా ఎస్పీ గారికి విన్నవించుకున్నారు. ఎస్పీ గారు ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి అర్జీలను చట్ట పరిధిలో వేగవంతంగా విచా రించి, నిర్ణిత గడువులోగా పరిష్కరించి బాధితు లకు న్యాయం చెయ్యాలని ఆదేశిం చారు. అర్జీ దారుల సమస్యను పరిష్కరించ డానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాల యానికి పంపాలని పోలీస్ అధికా రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ యు.శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## క్లస్టర్ ఇంచార్జిలతో ఎమ్మెల్యే కొండయ్య సమావేశం

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల టీడీపీ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు క్లస్టర్ ఇంచార్జీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ అనుబంధం కమిటీలతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుదంటి చంద్రమౌళి, చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, చీరాల పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్ ,గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు



## చిట్యాల వెంకటేశ్వరరెడ్డి మాతృవియోగం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల మండలం చిన్నగుడిపాడు గ్రామంలో చిట్యాల వెంకటేశ్వరరెడ్డి ఒంగోలు సివిఆర్.దంత వైద్యశాల అధినేత వారి తల్లి మరణించడంతో ఆమె భౌతికాయానికి నివాళులర్పించిన గిద్దలూరు శాసనసభ్యులు ముత్తముల అశోక్ రెడ్డి , యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్. గూడూరి. ఎరిక్షన్ బాబు . తదితరులు పాల్గొన్నారు.

## పెనుమూడి మోర్తోట కరకట్టను ఆధునీకరించాలి





రేపల్లె, మేజర్‌న్యూస్: దక్షిణ భారతదేశంలో దక్షిణ కాశీగా పేరుందిన మోర్తోట శివాలయం కు పెనుమూడి నుంచి శివాలయం వరకు వెళ్లే కరకట్టను ఆధునికరించాలని పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ కి ఆర్డిఓ రామలక్ష్మి తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు లకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి యడ్లపల్లి కిషోర్ బాబు మాట్లాడుతూ కార్తీక మాసం లోనే కాకుండా నిత్యం దక్షిణ కాశి శివాలయాన్ని మొక్కులు తీర్చుకోవడానికి రాష్ట్రాల నలుమూలల నుంచి అనేకమంది భక్తులు ద్విచక్ర వాహనాలు కారులలో వస్తున్నారని లాకుల వద్ద నుంచి కరకట్ట రోడ్డు సరిగా లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భక్తుల సౌకర్యార్థం పెనుమూడి నుంచి కరకట్టను ఆధునికరించి వాహన రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఇరుపక్కల చెట్లు నాటడం వల్ల మంచి వాతావరణం కల్పించిన వారవుతారని ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి భక్తుల సౌకర్యార్థం కరకట్టను అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ వేదిక నాయకులు కొడాలి ఆనంద్, పి సుజాత, టి శ్రావణ సంధ్య తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంతెన

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక కేంద్రం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చైర్ పర్సన్ మంతెన అచ్యుతరామరాజు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సభ్యులు దీన బాబు, సాంబశివరావు, సీఈఓ కనుమూరి వెంకట సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణా - ట్రాక్టర్లు స్వాధీనం

వేటపాలెం, మేజర్‌న్యూస్: దిగమర్రు జాతీయ రహదారి వేటపాలెం బైపాస్ రోడ్డుపై అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను స్థానిక ఎస్సై జనార్ధన్ సిబ్బందితో కలిసి సోమవారం ఉదయం పట్టుకున్నారు. డ్రైవర్ల వద్ద ఇసుక రవాణాకు సంబంధించిన అనుమతి పత్రాలు లేని కారణంగా ట్రాక్టర్లను ఇసుక లోడుతో సహా వేటపాలెం పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ముద్దాయిలను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలు అమలులో ప్రభుత్వం విఫలం



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించి అమలుచేయడంలో టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం విఫలమైనట్లు కనిగిరి మాజీఎమ్మెల్యే, వైసిపి విశాఖ పార్లమెంట్ పరిశీలకులు కదిరిబాబురావు అన్నారు. సోమవారం శీలంవారిపల్లె క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో కదిరి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని గత వైసిపి ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు పేర్లుమార్చి కొత్తపథకాలు ప్రవేశపెట్టినట్లు చెపుతున్నారని నిరుద్యోగభృతి, పీజురియం బర్సుమెంట్ ఇతర పలురకాల పథకాలు అమలు చేయడం లేదని అదేవిధంగా పేదవిద్యార్థులకు వైద్యవిద్యను అందించాలని వైసిపి ప్రభుత్వం 17మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసి విద్యార్థులకు వైద్యవిద్య అందకుండా అన్యాయం చేస్తున్నట్లు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం విస్మరించి ఎన్నికల హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని కదిరిబాబురావు అన్నారు. ఈసమావేశంలో కదిరిబాబురావు,యం.కాశిరెడ్డి,యస్ ఆర్ అహ్మద్,నున్ననారాయణ,అన్నంగికన్నయ్య,జె.మాధవరావు, జి.నరేష్ తదితరులు ఉన్నారు.



## ప్రమాద బీమాచెక్కును అందజేసిన ఎమ్మెల్సీ నాగబాబు

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పట్టణంలోని బండపాలెంకు చెందిన ముత్తుకూరి వేంకట బాల సాయి ఇటీవల ప్రమాదవశాత్తు మరణించాడు. మృతుని కుటుంబ సభ్యులకు జనసేన పార్టీ తరపున 5 లక్షలు రూపాయల ప్రమాదబీమా చెక్కునుమంగళగిరి తాడేపల్లి అన్నపూర్ణ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు చేతుల మీదుగా అందజేశారు. జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు చీరాల నియోజకవర్గం లో జనసేన పార్టీ నాయకులు జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా జోన్ కమిటీ సభ్యులు ఆలా శ్రీధర్ ఆధ్వర్యంలోమృతుడు ముత్తుకూరి వేంకట బాల సాయి జనసేన పార్టీ సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. బీమా పథకం నగదు చెక్కును అందుకున్న మృతుని తల్లీ ముత్తుకూరి మల్లేశ్వరి తండ్రి ముత్తుకూరి నాగేశ్వరావు పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కందులపురం సెంటర్లో ఘోర ప్రమాదం



కంభం, మేజర్‌న్యూస్: కంభం మండలం కందులాపురం సెంటర్ డివైడర్ దాటుతుండగా లారీ తొక్కి వ్యక్తి స్పాట్‌లో చనిపోవడం జరిగింది చనిపోయిన వ్యక్తి కంభం మండలం కందులపురం గ్రామం ఎస్‌వివిఎమ్ సెంటర్‌కు చెందినటు వంటి సయ్యద్ మదార్ (rtd crpf) పెద్ద కుమారుడు సయ్యద్ షేర్ ఆలీగా /25 గుర్తించడం జరిగింది లారీ ఇక్కడ పెట్టి డ్రైవర్ జంప్ పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఇంచార్జి తహసీల్దారుగా వాసుదేవరావు భాధ్యతలు



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: మండల ఇంచార్జి తహశీల్దారుగా పూర్తి అదనపు భాధ్యతలతో పామూరు తహశీల్దార్ వాసుదేవరావు సోమవారం భాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో భాధ్యతలు స్వీకరించిన తహశీల్దారును పలువురు రెవెన్యూ సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ,భూసమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని అదేవిధంగా రైతులకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని తహశీల్దార్ వాసుదేవరావు అన్నారు.

## మా హృదయాల్లో శాశ్వతం ఉపాధ్యాయుల సేవలు




పామూరు, మేజర్‌న్యూస్: మా పాఠ శాల గౌరవం పెంచింది మీ సేవలే మీరంతా మా హృదయాల్లో శాశ్వతం అని మార్కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసులు అన్నారు. ఇటీవల బదిలీలలో వేర్వేరు పాఠశాలలకు బదిలీ అయిన అయిదుగురు ఉపాధ్యాయులను సోమ వారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు చూపిన నిబద్ధత మరువలేనిదని పేర్కొన్నారు. ప్రతి తరగతి గదిలో వారి కృషి మార్గదర్శకత విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. పాఠశాల ఎదుగుదలకు వారు వేసిన పునాది ఎల్లప్పుడూ సుస్థిరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భాస్కరరెడ్డి, ఎస్. చైతన్య, వి. రమేష్‌బాబు, దివ్యభారతి, షేక్ రంజానుబి, వి. జానకి జ్యోష్న, ఏ. సుమన్, సిఆర్‌పి నీలవేణి, సన్మాన గ్రహీతలు అట్లా వెంకటేశ్వర్లు, జి. మోహనరావు, పి. శ్రీనివాసులు, డి. శ్రీలక్ష్మి, ఎమ్. విజయ పాల్గొన్నారు.




## అలింబిక్ ఫార్మాసూటికల్స్ లిమిటెడ్ ప్రాంగణ ఎంపికలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో అలింబిక్ ఫార్మాసూటికల్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఎంబిఏ, ఫార్మసి ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు జరిగాయి. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు సంస్థ ఆవిర్భావం, ఉత్పత్తి కేంద్రాలు, ఉద్యోగ అవకాశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఎంపికల్లో బి.ఫార్మసి విభాగానికి చెందిన 100 మంది, ఎంబిఏ విభాగానికి చెందిన 50 మంది పాల్గొన్నట్లు ప్రిన్సిపాల్ డా. కె. జగదీష్ బాబు తెలిపారు. ఎంపికైన వారికి వార్షికంగా రూ.3 లక్షల జీతభత్యాలు కల్పించనున్నట్లు ఎంపికల అధికారి యన్. పూర్ణచంద్రరావు వెల్లడించారు.





## రాష్ట్ర ఆర్థిక సౌధానికి మూల స్థంభం వ్యవసాయ రంగం: మంత్రి గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఆర్థిక సౌధానికి మూల స్థంభం వ్యవసాయ రంగం అని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని నాగులపాడు గ్రామంలో రైతన్నా.. మీకోసం కార్యక్రమం లో మంత్రి వ్యవసాయ సిబ్బందితో కలిసి రైతుల ఇంటి వద్దకు వెళ్ళి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందేశం అందించారు. యాప్ లో రైతుల వివరాల నమోదు పరిశీలించారు. ప్రభుత్వం రైతుల కొరకు విత్తనం దగ్గర నుండి పంట అమ్ముకునే వరకు అండగా నిలిచిందన్నారు. ఇప్పటికే అన్నదాత సుఖీభవ మరియు పి యం కిసాన్ నిధులు 14 వేలు రైతుల ఖాతాలో జమ చేశామని తెలిపారు. జనవరిలో మరో 6 వేలు అందిస్తామని తెలిపారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కొరకు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం క్వింటాల్‌కి గ్రేడ్ ఏ రకం రూ.2389 పాయలు 24 గంటలు లోపే రైతుల ఖాతా లో జమ చేస్తున్నామని తెలిపారు. రైతన్నా.. మీ కోసం కార్యక్రమం లో సిబ్బంది ప్రతి రైతు ఇంటికి వెళ్లి సాగు కి మంచి చేసే 5 సూత్రాలు తెలియజేసి రైతులను రసాయనిక ఎరువులు వినియోగం తగ్గించి సేంద్రీయ పద్ధతులతో వ్యవసాయం చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. అర్హులు అయి ఉండి అన్నదాత సుఖీభవ పథకం రాని రైతులు వివరాలు సర్వే లో సేకరించి వారికి కూడా పథకం వర్తించే విధంగా చేయాలని సూచించారు. కార్యక్రమం లో జిల్లా వ్యవసాయాధికారి కె.అన్నపూర్ణ, సహాయ వ్యవసాయ సంచాలకులు బి.ఎఫ్రాయిము, ఈ.ఈ నల్లూరి మస్తానరావు, తహసీల్దార్ శ్రీ చరణ్, మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ, మండల ఉద్యాన అధికారిణి ఎస్ దీప్తి, బాపట్ల శాస్త్రవేత్త ఏడుకొండలు, గ్రామ వ్యవసాయ సహాయకులు చాందిని, సర్పంచ్ మంగమూరి రాజేశ్వరి, నాగినేని రామకృష్ణ, చిన్ని శ్రీనివాసరావు, కరి పరమేష్, పెంట్యాల రామాంజనేయులు, తదితరులు ఉన్నారు.

## రైతు, రైతు కూలీల అభివృద్ధి ధ్యేయం

**మొదటి పేజీ తరువాయి** 14 వేలు కేంద్ర సాయంగా ఆరువేల రూపాయలు అందిస్తున్నామని గుర్తు చేశారు. రైతులు పంట మార్పిడి పథకానికి అలవాటు పడాలని తద్వారా రైతుకు దిగుబడి పెరుగుతుందని సూచించారు. డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను ఎస్సీ, ఎస్టీలకు వంద శాతం సబ్సిడీపై అందిస్తున్నామని ఓసి, బీసీలకు 90 శాతం సబ్సిడీపై అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం మూడు గ్రామాల రైతులకు రెండు విడతల ప్రభుత్వ సాయాన్ని పదివేలు అందిస్తున్నామని గుర్తు చేశారు. రైతులను పంట మార్పిడి వైపు ప్రోత్సహించేందుకు ఉద్యానవన పంటలు వేసే రైతులకు సబ్సిడీ భారీగా ఇస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం వారి పాలన ఐదేళ్ల కాలంలో నీటిపారుదల వ్యవస్థను అటక ఎక్కించిందని కూటమి ప్రభుత్వం రాగానే మేజర్ కాలువలతో పాటు మైనర్ కాలువలను కూడా అభివృద్ధి పనులు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె.రవిబాబు, ఏవో సైదా, సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తేలప్రోలు రమేష్‌బాబు, టిడిపి సీనియర్ నాయకులు చేవూరి వాసురెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకుడు మోతాదు బాషాఆఫీజ్, మక్కెన జగదీష్, కంచేటి మురళి, అధికారులు, రైతులు పాల్గొన్నారు

## నాగులపాడులో మంత్రి గొట్టిపాటి పర్యటన

**మొదటి పేజీ తరువాయి** నుంచి నేరుగా అర్జీలను స్వీకరించి, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారు లకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్య క్రమంలో విద్యుత్ ఈఈ నల్లూరి మస్తాన్‌రావు, తహసీల్దార్ శ్రీచరణ్, ఎంపీడీవో వరూధిని, పంచాయతీ రాజ్ డిఈ రమేష్, ప్రసన్నాం జనేయస్వామి దేవస్థానం సహాయ కమిషనర్ తిమ్మానాయుడు, కరి పరమేష్, పెంట్యాల రామాం జనేయులు, సర్పంచ్ రాజేశ్వరి, ఎంపీటీసీ వరలక్ష్మి, వ్యవసాయ మిషన్ డైరెక్టర్ నాగినేని రామకృష్ణ స్వచ్ఛంద కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని శ్రీనివాసరావు సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాల చైర్మన్‌లు చుండూరి మురళి సుధాకర్ రావు, గుంజి శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.



## ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌కు ఎంపికైన స్వర్ణలత

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వేముల నందు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలిగా పనిచేయుచున్న కాకి స్వర్ణలత 'ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్'కు ఎంపికయ్యారు. డిసెంబర్ 5 నుంచి 10 వరకు 'ఎడ్యుకేటర్ అండ్ టీచర్స్ వర్క్‌షాప్' నిమిత్తం పంజాబ్ యూనివర్సిటీ చండీఘఢ్లో జరుగనున్న ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌కి హాజరై సైన్స్ పరంగా తాము తయారు చేసుకున్న ఇన్నోవేటివ్ ఐడియాలను అందచేయనున్నారు. ఇలాంటి అరుదైన అవకాశం దక్కించుకున్న తమ పాఠశాల ఉపాధ్యాయురాలిని ప్రధానోపాద్యా రాలు జి.టాణ్య, సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఏ కిరణ్ కుమార్, ఒంగోలు డివిజన్ ఉప విద్యాధికారి ఏ చంద్రమౌలీశ్వర్, ముండ్లమూరు మండల విద్యాశాఖ అధికారి షేక్ కాలేషావలి ఆమెకు అభినందనలు తెలిపారు.







సోలార్ విద్యుత్ పవర్ ప్లాంట్‌ల ఎర్పాటుకు స్థలని పరిశీలించిన. విద్యుత్ శాఖ డైరెక్టర్. దర్శి మేజర్ న్యూస్. దర్శి విద్యుత్ ఉద్యమంలో డివిజన్లో సోలార్ విద్యుత్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు స్థలాలను ఏపీ సీపీడీసీఎల్ ప్రాజెక్ట్, హెచ్ ఆర్ డి డైరెక్టర్ టీవీఎస్ ఎన్.మూర్తి పరిశీలించారు ఏపీసీపీడీసీల్ ప్రాజెక్ట్, హెచ్‌ఆర్‌డి డైరెక్టర్ టి.వి.ఎస్.ఎన్.ఎన్.మూర్తి, పీఎం కుసుమ పథకం కింద ఏర్పాటు చేసే సోలార్ విద్యుత్ పవర్ ప్లాంట్‌ల స్థల సేకరణ కోసం దర్శి డివిజన్‌లో 33/11కేవీ మారెళ్ల సబ్ స్టేషన్, బొట్లపాళెం, రాజంపల్లి, శంకరాపురంలో స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్. పి.శ్రీనివాసులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.రవికుమార్, అసిస్టెంట్ ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## రామతీర్థం వద్ద పులి సంచారం అంటూ మీడియాలో హల్‌చల్

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని రామతీర్థం ఏపీ మిడ్ వెస్ట్ డంపింగ్ వద్ద పెద్దపులి సంచారం అంటూ మీడియా సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.. కొండ ప్రాంతం కావడంతో నిజంగా పెద్దపులి సంచరించిందా అన్న అనుమానంతో ఆ ప్రాంతంలో నివసించే మేకల పెంపకం దారులు, పశువుల కాపరులు, ప్రజలు, మహిళలు భయాందోళనలకు గురయ్యారు.

**పరిశీలించిన జిల్లా అటవీ శాఖాధికారి**

రామతీర్థం ప్రాంతంలోని డంపింగ్ వద్ద పెద్దపులి సంచరించిందన్న వార్తలు మీడియాలో హల్చల్ కావడంతో స్పందించిన జిల్లా అటవీ శాఖ అధికారి, తన సిబ్బందితో కలిసి పెద్దపులి సంచరించిందన్న ప్రాంతాన్ని పరిశీలించారు, ఆ ప్రాంతంలో పెద్దపులి సంచరించలేదని, ఎలాంటి పాద ముద్రలు లభించలేదని, పెద్దపులి సంచరించిందన్న వీడియో ఒరిస్సా లోని పాత వీడియోనని, పెద్దపులి సంచరిస్తే ఆవులు, మేకలపై దాడి చేసి చంపడం జరుగుతుందని, కావున మేకల పెంపకందారులు పశువుల పెంపకందారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాత్రి ఆరు గంటల నుండి ఉదయం 6 గంటల వరకు మహిళలు, ప్రజలు ఒంటరిగా సంచరించకుండా గ్రూపులుగా తిరగాలని, 2,3 రోజులు ఆ ప్రాంతాన్ని పరిశీలించిన తర్వాతనే పెద్దపులి సంచరించిందా లేదా అనే విషయాన్ని నిర్ధారించడం జరుగుతుందని, ఎటువంటి అనుమానం వచ్చిన అటవీ శాఖ అధికారులకు సమాచారాన్ని ఇవ్వాలని కోరారు.

## రైతును రాజును చేసేందుకు చంద్రబాబు ప్రణాళిక

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతును రాజును చేసేందుకు ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నారని మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల ప్రకారం రాష్ట్ర వ్యాప్తం గా రైతన్నా మీకోసం అనే కార్యక్రమం వ్యసాయ అనుబంధ శాఖల గ్రామ స్థాయి సిబ్బంది చే దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ ఆదేశాలతో దర్శి మండలం రామచంద్రాపురం గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఇంటింటికి సుస్థిర వ్యవసాయం కొరకు 5 అంశాల పై రైతుల కు వివరించి వారి నుండి మెరుగైన మార్పు కొరకు, జి. వి. ఎ పెంపుదలకు సూచనలు సలహాలు రైతు లకు తెలిపారు. రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజును చేసే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక ప్రణాళిక ప్రకారం ముందుకెళ్తుంది అందులో భాగంగాఈ నెల 24 నుండి 29 వరకు మండలంలోని అన్ని ఆర్.ఎస్.కెలలో నిర్వహించడం జరిగుతుందన్నారు. నీటి భద్రత.. డిమాండ్ ఆధారత పంటలు.. అగ్రిటెక్.. ఫుడ్ ప్రాసెసింగ్.... పాడి రైతులకు అండ.. ప్రభుత్వం నుంచి రైతులకు మంచి మద్దతు అన్నదాత సుఖీభవ.. పీఎం కిసాన్ పథకం కింద రైతులకు రెండు విడతల్లో 14 వేల రూపాయలు వేయడం జరిగింది అలాగే రైతుల కొరకు ప్రభుత్వం అందుబాటులోనే కొనుగోలు కేంద్రాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మారెళ్ళ వెంకటేశ్వర్లు, వెటర్నరీ అసిస్టెంట్ శ్రీజ, ఆర్ఎస్కె అధికారి సుధాకర్.. వీఆర్వో నాసరయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.




## సాయుధ దళాల పతాక దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : డిసెంబర్ 7న జరగనున్న సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు సాయుధ దళాల పతాక దినోత్సవానికి సంబంధించిన స్టిక్కర్లు, కారు ఫ్లాగ్స్ పోస్టర్లును ఆవిష్కరించారు. ఈ స్టిక్కర్లను జిల్లాలోని వివిధ కార్యాల యాలకు పంపించి, వాటి అమ్మకం ద్వారా వచ్చిన నగదును యుద్ధంలో వీరమరణం పొందిన గాయపడిన సైనికుల కుటుంబాల సంక్షేమం కోసం వినియోగించబడుతుంది. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు, వ్యాపారస్తులు, పారిశ్రామికవేత్తలు సాయుధ దళాల పతాక దినోత్సవనిధికి విరివిగా విరాళాలు అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, డి.ఆర్.ఓ, జిల్లా సైనిక సంక్షేమ అధికారి అబ్దుల్ రహీం, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం క్లస్టర్ క్యాంపెయిన్ ప్రారంభం

తుర్లపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల పరిధిలో గల గ్రామాలలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు వారి ఆదేశాల ప్రకారం రైతన్న మీకోసం క్లస్టర్ క్యాంపెయిన్ మొదలైందని మండల వ్యవసాయ అధికారి పి. జోష్ణ దేవి, తెలియజేశారు. ఈ క్యాంపైన్లలో రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజును చేసేందుకు ఐదు విధానాలతో కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి రైతు సేవ కేంద్రం పరిధిలోగ్రామవ్యవసాయసహాయకులుటీంలీడర్,మరియుపశుసంవర్ధకశాఖసహాయకులు,గ్రామరెవెన్యూ అధికారి, గ్రామ ఇంజనీరింగ్ సహాయకులు, గ్రామ ఎనర్జీసహాయకులు, నాచురల్ ఫార్మింగ్ సిబ్బంది, అభ్యుదయ రైతులు, మరియు ప్రాథమిక వ్యవసాయ కోఆపరేటివ్ సొసైటీ, నేటి వినియోగదారుల అసోసియేషన్, మరియు అగ్రికల్చర్ మార్కెటింగ్, కమిటీసిబ్బంది టీముగా పాల్గొని గ్రామాలలో



క్లస్టర్,వారీగా క్యాంపైన్ నిర్వహిస్తారు. ఇందులో భాగంగా రైతులుసుస్థిరవ్యవసాయం చేపట్టడానికి అవసరమైన పంచ సూత్రాలను ఈ టీం సభ్యులు వివరిస్తారు. ఈ క్యాంపై 24 నుండి 29 నవంబర్ వరకుజరుగు తుందని తెలియ జేశారు. రైతుకు అనుబంధ శాఖల అయిన అధికారులు వారి గృహాలను సందర్శిం చినప్పుడు రైతుల విన్నపములను మరియు సలహాలను ఈ టీం సభ్యులు సేకరిస్తారు. APAIMS అప్లికేషన్ నందు రైతుల వివరాలు నమోదు చేస్తారు. రైతులతో ఏపీ ఎయిమ్స్ అప్లికేషన్నుడౌన్లోడ్, చేయించు కోవడం జరుగుతుంది.రైతుకుఅవసరమైన సమాచారం అంతయు ఆ యాప్ ద్వారా పొందగలరు. కావున తర్లుపాడుమండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనివారి యొక్కసమస్యలను పరిష్క రించుకునే దిశగాసహకరించాలని మండల వ్యవసాయ అధికారి వారు కోరారు. తదుపరి తర్లుపాడు గ్రామంలో జరుగుతున్న రైతన్న మీకోసం క్యాంపైను సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్‌తో మండల వ్యవసాయం అధికారి పర్యవేక్షించారు. కార్యక్రమములో ఏఈఓ దేవేంద్ర గౌడ్ వి ఏ సావిత్రి నాచురల్ ఫార్మింగ్ సిబ్బంది వెంకటనారాయణరెడ్డి, రామ సుబ్బులు, క్లస్టర్ లోనిరైతులుపాల్గొన్నారు.



## విద్యుత్తు సమస్య పరిష్కరించాలి

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పుల్లల చెరువు మండల కేంద్రంలోని అంజనపురం కాలనీలో విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉంది.కాలనీలో నివసిస్తున్న ఎస్సీ వాసులు సరైన విద్యుత్ సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, ఎస్సీ పాలెం యువకులు సోమవారం మండల తహశీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు.ప్రస్తుతం కాలనీలో కరెంట్ లేక సుమారు 12 కుటుంబాలు విద్యుత్ లేక చీకటిలో జీవనం కొనసాగిస్తున్నా యని వారు పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా సక్రమంగా అందుబాటులోకి రావడానికి కనీసం 7 కరెంట్ స్తంభాలు అవసరమని, కాలనీ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులు కోరారు. రాత్రివేళ భద్రతా సమస్యలు, విద్యార్థుల చదువులో అంతరాయం, అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు వంటి సమస్యలు విద్యుత్ స్తంభాల లేమితో పెరుగు తున్నాయని యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్పందిం దిన తహశీల్దార్ వెంటనే విద్యుత్ అధికారులకు ఈ సమాచారం తెలియజే శారు.వెటనే సమస్యను పరిష్కరించాలని విద్యుత్ అధికారులకు ఆదేశిం చారు.కాలనీవాసులు తమ అభ్యర్థనపై అధికారులు త్వరితగతిన స్పందిస్తారని ఆశిస్తున్నారు.



## రైతన్న మీకోసం సర్వే ప్రారంభం

వేటపాలెం, మేజర్‌న్యూస్ : వేటపాలెం మండలంలో రైతన్న మీకోసం సర్వే కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించినట్లు మండల వ్యవసాయ అధికారి ఎం. సరిత తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు ఆమె చెప్పారు.ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో రైతుల సమస్యలను నిరంతరం పరిష్కరిస్తూ, వారికి ప్రభుత్వం అండగా నిలిచి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పలు సంక్షేమ కార్యక్ర మాలు అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. అందుకుఅను గుణంగా ఈ సర్వే కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. మండలంలోని పలు రైతు సేవా కేంద్రాల్లో రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమాచారం సేకరిస్తున్నట్లు తెలిపారు. సర్వేకు రైతులందరూ సహకరించాలని వ్యవసాయ అధికారులు విజ్ఞప్తి చేశారు.వ్యవసాయానికి సంబంధించిన పూర్తి సమాచారం తెలుసుకునేందుకు ప్రతి రైతు ఆండ్రాయిడ్ ఫోన్‌లో ఫార్మర్ యాప్ డౌన్‌లోడ్ చేసుకొని వినియోగించుకోవాలని సరిత సూచించారు. కార్యక్రమంలో రైతన్న మీకోసం కరపత్రాలను రైతులకు అందజేశారు. సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు

రేపల్లె, మేజర్‌న్యూస్: మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనాయని తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు తెలిపారు.సోమవారం మండలంలోని బేతపూడి గ్రామంలో వ్యవసాయ అనుబంధ శాఖలు ఆధ్వర్యంలో రైతన్న మీకోసం వారోత్సవాల్లో భాగంగా మండల వ్యవసాయ అధికారి మహేష్ బాబు తహసిల్దార్ లు రైతుల ఇంటి వద్దకు వెళ్లి



పంచ సూత్రాలలో భాగంగా ముఖ్యమంత్రి సందేశమును కరపత్రాలను పంపిణీ చేశారు రైతుకు సంబంధించిన మొబైల్ యాప్ ప్రత్యేకతను రైతులకు వివరించారు ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ వారం రోజులు పాటు ఇంటింటికీ వ్యవసాయ అనుబంధ శాఖలు వెళ్తారని వ్యవసాయ శాఖలో రానున్న మూడు సీజన్ లలో అభివృద్ధి గురించి పంచ సూత్రాల ప్రాముఖ్యత గురించి వివరిస్తారని తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారి మహేష్ బాబు మాట్లాడుతూ రేపల్లె మండలంలో ఎనిమిది క్లస్టర్లలో కొనుగోలు కేంద్రాల ద్వారా నిర్వహించబడుతున్నయని ఈ క్రమంలో భాగంగా మండలంలో బేతపూడి, పేటేరు, సింగుపాలెం, గంగిడిపాలెం, రాజు కాలవ, గుడి కాయలంక, కైతేపల్లి, నల్లూరు రైతు సేవ కేంద్రాల వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాంబాబు, గ్రామ వ్యవసాయ సహాయకులు శివకృష్ణ , వీఆర్వో వెంకటేశ్వర్లు సచివాలయ సిబ్బంది ఫిషరీస్ అసిస్టెంట్, మహిళా పోలీసు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి కుటుంబంలో మరుగుదొడ్లు చాలా అవసరం

రేపల్లె, మేజర్‌న్యూస్: గ్రామీణ పట్టణ ప్రాంతాలలో మరుగుదొడ్లు ప్రజల ఆరోగ్యాలకు చాలా అవసరం అని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం దాసు సూచించారు. సోమవారం శ్రీ ఎ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎన్.ఎస్ ప్రత్యేక శిబిరం బేతపూడి గ్రామంలో మూడవ రోజుకు చేరుకుంది. ప్రతి విద్యార్థి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి మరుగుదొడ్ల ప్రాధాన్యత పారిశుధ్యం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంటరోగాల బారిన పడకుండా గృహాల వద్ద మరుగుదొడ్లు ఏర్పాటు చేసుకోవాలని ఆరుబయట మలమూత్ర విసర్జన ద్వారా అంటురోగాలు వ్యాప్తి చెందుతాయని తెలిపారు. గ్రామ ప్రజలకు శుభ్రత, వ్యక్తిగత పారిశుద్ధ్యం, శౌచాలయాల వినియోగంపై అవగాహన కల్పిస్తూ సర్వే వివరాలను సేకరించారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాత సుఖీభవ లబ్ధిదారులను కలిసిన ఏఎంసీ ఛైర్మన్ యారవ

పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి ప్రభుత్వం పథకాలు పేర్లకే కాదు ఫలితాలకు ప్రభుత్వం హామీ ఇచ్చింది అందుకే మనం గడపగడపకూ రావాలి అని ఏఎంసీ ఛైర్మన్ యారవ రమా శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పడమర కట్టకిందపల్లి గ్రామంలో సోమవారం రైతన్న మీ కోసం కార్యక్రం నిర్వహించారు.ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు గ్రామానికి చేరుకున్న యారవ శ్రీనివాస్ అన్నదాత సుఖీభవ లబ్ధిదారులను ఇంటింటికీ వెళ్లి ప్రత్యక్షంగా కలిశారు. మీ ఖాతాలో నగదు పడిందా ఎక్కడైనా ఇబ్బంది ఉందా అని ప్రతి రైతుని ఆప్యాయంగా అడిగి వారి వివరాలను యాప్‌లో నమోదు చేశారు.గ్రామ వీధుల్లో నడుస్తూ లబ్ధి నిజంగా చేరిందా రైతులు సంతృప్తిగా ఉన్నారా అనే విషయాలను స్వయంగా పరిశీలించారు. ప్రభుత్వ పథకాలు పేపర్‌పైన కాదు ప్రజల చేతిలో కనిపించాలి. రైతులు కూడా ఆనం దంతో సార్ మా ఖాతాల్లో డబ్బు పడింది. ఇలా ఇంటికే వచ్చి అడిగినది మొదటిసారి అని అభినందించారు. పంచాయతీ కార్యదర్శి సురేష్, వీఆర్వో శివ శంకర్, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం సర్వే ప్రారంభం

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతన్న మీకోసం సర్వే ఈనెల 24వ తేదీ నుండి ప్రారంభం చేసినట్లు మండల వ్యవసాయ అధికారి సిహెచ్. విజయరాజు సోమవారం తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలో 6,554 కుటుంబాలను సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సర్వే గ్రామ



సచివాలయ సిబ్బంది. ఏపీ ఏఐ ఎంఎస్ ఆండ్రాయిడ్ యాప్ ద్వారా ఆన్లైన్లో నేటి నుండి ఈనెల 29 వరకు మండలంలోని అన్ని గ్రామాలలో సర్వే చేయడం జరుగుతుందని ఈ సర్వేకు రైతులు తమ పూర్తి సమాచారం ఇచ్చి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆండ్రాయిడ్ ఫోన్లో ఫార్మర్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని ఆయన సూచించారు. సోమవారం 30 రైతు కుటుంబాల కు సర్వే చేశామన్నారు. ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి ఈ సర్వే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయాన్ని రైతులు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థాయిలో వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు పాల్గొన్నారు. మరియు పంచాయతీ కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు, టి ఏ. జాఫర్, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి క్రిస్మస్ నెల ప్రారంభం



రేపల్లె మేజర్‌న్యూస్: ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు జరుపుకొనే క్రిస్మస్ పండుగ నెల నేటి నుంచి ప్రారంభం అవుతుంది. డిసెంబర్ 25వ తేదీన క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రతి రోజు తెల్లవారు జామున ప్రత్యేక ప్రార్థనలతో క్రైస్తవ సోద రులు సోదరీమణులు క్రిస్మస్ సంబరాలను జరుపుకుంటారు. ప్రతి గ్రామములో స్టార్స్, ప్రతి ఇంటి మీద క్రీస్తు పుట్టుకకు గుర్తుగా నక్షత్రం ఏర్పాటు చేసుకుం టారు.క్రిస్మస్ నెల ప్రారంభంలో, క్రిస్మస్ సంబరాలకు సన్నాహాలు మొదల వుతాయి. డిసెంబర్ 25న యేసుక్రీస్తు జననం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఈ పండుగను జరుపుకుంటారు, ఇది క్రైస్తవులకు ఒక ముఖ్యమైన పండుగ. సన్నాహాలలో భాగంగా, చర్చిలలో అడ్వెంట్ (క్రిస్మస్‌కు ముందు నాలుగు వారాలు) కొవ్వొత్తులను వెలిగిస్తారు కొన్ని సంఘాలు ప్రత్యేక ప్రార్థనలు, క్రైస్తవ గీతాలు ఆలపిస్తూ ఇళ్లకు వెళ్లి శుభాకాంక్షలు తెలుపుకుంటారు.చిన్నారులు ఏసుక్రీస్తు జననం గురించి సాంఘిక నాటికలు చూపరులను ఆకట్టుకుంటాయి.

**పండుగ ప్రాముఖ్యత:** క్రిస్మస్ అనేది యేసుక్రీస్తు జననాన్ని స్మరించుకోవడానికి జరుపుకునే పండుగ.

**సన్నాహాలు:** ఈ నెల ప్రారంభంలో క్రిస్మస్ అలంకరణలు, బహుమతుల మార్పిడి, సమావేశాలు వంటి వాటికి సన్నాహాలు మొదలవు తాయి.

**అడ్వెంట్:** క్రిస్మస్‌కు ముందు నాలుగు వారాల కాలాన్ని అడ్వెంట్ అని అంటారు, ఈ సమయంలో ప్రతి ఆదివారం ఒక కొవ్వొత్తిని వెలిగించి, యేసుక్రీస్తు రాక కోసం సిద్ధమవుతారు.

**సాంఘిక కార్యక్రమాలు:** కొన్ని క్రైస్తవ సంఘాలు ప్రత్యేక ప్రార్థనలు, గీతాలాపనలతో సందేశాలను పంచుకుంటూ, సభ్యుల ఇళ్లకు వెళ్లి శుభాకాంక్షలు తెలియజేసుకుంటాయి. డిసెంబర్ 25: డిసెంబర్ 25 న క్రిస్మస్ పండుగను ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు.

## వాహనాలను తనిఖీ చేసిన సీఐ

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని చీల్ రోడ్డు సెంటర్లో సోమవారం బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు బాపట్ల టౌన్ సీఐ రాంబాబు, మరియు సిబ్బందితో వాహనాల తనిఖీలు చేపట్టారు.నిబంధనలు అతిక్రమించిన వాహనాలను నడుతపుతున్న పలువురు వాహనదారులకు జరిమానాలు విధించారు. అక్రమంగా మద్యం తరలింపు, గంజాయి వంటి మత్తుపదార్ధాల తరలింపుపై ప్రత్యేక శ్రద్ధతీసుకోని వాహనాల తనిఖీలు చేపట్టడం



జరిగిందని ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపిన మత్తుపదార్ధాలు, తరలించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ రాంబాబు హెచ్చరించారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# కార్మికులను బానిసలుగా చేసే లేబర్ కోడ్లు రద్దుచేయాలి




రేపల్లె, మేజర్‌న్యూస్: కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం స్వాతంత్రం ముందు నుంచి కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్పులు చేసి కార్పొరేట్ వ్యాపారవేత్తలకు పరిశ్రమ అధిపతులకు కార్మికవర్గాన్ని బానిసలుగా చేసే 4 లేబర్ కోడ్లు,తీసుకొచ్చి కార్మికవర్గానికి ఉపయోగకరమైన ప్రచారం చేయటం సిగ్గుచేటు అని సిఐటియు బాపట్ల జిల్లా కోశాధికారి సీహెచ్.మణిలాల్ విమర్శించారు. సోమవారం రేపల్లె బస్టాండ్ సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో వివిధ కార్మిక రంగాలు నేతలు ఆర్టీసీ ఎస్డబ్ల్యూఎఫ్,ఆటో,ముఠా,రైస్ మిల్,రిక్షా,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు కేంద్రం తీసుకువచ్చినా 4 లేబర్ కోడ్లు అమలుచేయవద్దని కేంద్రం ఇచ్చిన లేబర్ కోడ్లు జీవోలు దగ్ధం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ ఈ లేబర్ కోడ్ల వల్ల కార్మిక వర్గం సంఘం పెట్టుకునే హక్కుకి ఆంక్షలుతో తూట్లు పొడుస్తు న్నారని,చట్టపరంగా సమ్మె చేసినప్పటికీ 8 రోజులు వేతనం కట్ చేయటం, సమ్మెకు యాజమాన్యం అనుమతి ఉండాలనీ, పోరాడి సాధించుకున్న 8 గంటల పనిని 12 గంటలకు మార్పు చేస్తున్నారు, మహిళలను రాత్రిపూట పని చేయించేలాగా మార్పు చేశారు, పెన్షన్ సామాజిక బాధ్యతగా ఉన్న దానిని నో పెన్షన్ గా మార్పు చేశారు,పర్మినెంట్ గా భర్తీ చేయాల్సిన ఉద్యోగాలలో తాత్కాలిక కార్మికులను నియమిస్తూ దోపిడీ చేస్తున్నారు,ఇంతటి ప్రమాదమైన లేబర్ కోడ్లును రద్దు చేయాలని దేశవ్యాప్తంగా నవంబర్ 26 కార్మిక, కర్షక,రైతాంగం పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు,ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు ఎన్ వి.సాగర్,శివప్రసాద్, కె.ఆశీర్వాదం,యు.రామకృష్ణ ప్రసాద్,పి.విజయ్ బాబు,కే.చిట్టి బాబు,ఎం.వెంకటేశ్వర రావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## తిరుపతిరెడ్డి దశదినకర్మ వేడుకల్లో ఎమ్మెల్యే ఉగ్ర

సిఎస్ పురం,మేజర్ న్యూస్,,మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన మండల టిడిపి నాయకులు,మండల పిఏసియస్ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి తండ్రి దివంగత చెరుకుపల్లె తిరుపతిరెడ్డి దశదినకర్మ వేడుకల్లో సోమవారం కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా తిరుపతిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మండలంలో తెలుగుదేశం ఆవిర్భావం నుండి టిడిపి అభివృద్ధికి దివంగత తిరుపతిరెడ్డి చేసిన సేవలు,కృషి చిరస్మరణీయమని అని ఎమ్మెల్యే అన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి,కుటుంబసభ్యులు, పలువురు నియోజకవర్గ,మండల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.




## విహారయాత్రలతో విజ్ఞానం

చిన్నగంజాం, మేజర్‌న్యూస్ : విహారయాత్రలు విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు సామాజిక అనుభవాన్ని పెంచుతాయని చిన్నగంజాం జెడ్పీ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి అన్నారు.సోమవారం స్థానిక జెడ్పీ హైస్కూలు యాజమాన్యంతో, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పాఠశాల విద్యార్థులను కందుల ఓబుల్ రెడ్డి గుండ్లకమ్మ రిజర్వాయర్ కు విహారయాత్రగా తీసుకెళ్లారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యులు మాట్లాడుతూ "విహారయాత్రలు విద్యాభ్యాసంపై ఆసక్తి పెంచి, కొత్త విషయాలు నేర్చుకునే అవకాశాన్ని ఇస్తాయి. తోటి విద్యార్థులతో కలిసిమెలిసి ఉండటం, సహకరించుకోవడం వంటి నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి" అని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే.శ్రీనివాస్ రెడ్డి, పి.శ్రీలక్ష్మి కుమార్, అంకమ్మ, కృష్ణారావు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పిపిపి విధానాన్ని విరమించుకోవాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: పేద ప్రజలకు వైద్యాన్ని వైద్య విద్యను దూరం చేసే విధంగా కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న పిపిపి విధానాన్ని విరమించుకోవాలని వైయస్సార్ పార్టీ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు మూడో వార్డు కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు కోరారు. సోమవారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సూచనలతో నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గణేష్ ఆధ్వర్యంలో మూడో వార్డులో కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కౌన్సిలర్ చదలవాడ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కువ మంది పేద ప్రజలు సరైన వైద్య సదుపాయాలు లేక చనిపోతున్నారని ఆవేదన చెంది మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మెడికల్ కళాశాలలకు అనుమతుల తెచ్చి కొన్ని పూర్తి చేసి కొన్ని ఆగి ఉన్నాయని వాటిని పూర్తి చేయకుండా పిపిపి విధానం ద్వారా ప్రైవేట్ సంస్థలకు కట్ట పెట్టడం పేద ప్రజలను వైద్యానికి వైద్య విద్యకు దూరం చేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో పట్టణ కన్వీనర్ కరేటి శేషగిరి,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చిత్రాల ఓబేదు,రాష్ట్ర చేనేత విభాగం కార్యదర్శి పట్టెం శ్రీనివాసరావు, రాష్ట్ర యువ జన విభాగం అధికార ప్రతినిధి నీలం వీరేంద్ర, బాపట్ల జిల్లా క్రిస్టియన్ మైనరిటీ సెల్ అధ్యక్షులు సముద్రాల ప్రభుకిరణ్ ,బాపట్ల జిల్లా ఎస్సీ విభాగం కార్యదర్శి నీలా నాంచారయ్య ,రేపల్లె నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు వీసం నాగలక్ష్మి,2వ వార్డు కౌన్సిలర్ ఆనంద్ ,పట్టణ యువజన విభాగం అధ్యక్షులు ఆల రాజ్‌పాల్ ,పట్టణ 21,26,27 వార్డు ఇంచార్జ్ లు ఖాదర్, ఖుద్దూస్, గౌస్, పట్టణ మైనారిటీ నాయకులు లికాయత్ బాషా,యువనాయకుడు నాగిశెట్టి పవన్ వార్డు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదల నివాసాలను ఖాళీ చేయించవద్దు: సిఐటియు

బాపట్ల, మేజర్‌న్యూస్: ఏళ్ల తరబడి శాశ్వత నివాసాలు ఏర్పరచుకొని చేపల వేట చేసుకుంటూ సముద్ర తీరాన చిరు వ్యాపారాలు చేసుకుంటూ అదే జీవనాధారంగా బ్రతుకుతున్న 35 కుటుంబాలను పర్యాటక రంగం అభివృద్ధి పేరుతో నివాసాలు ఖాళీ చేయమని నోటీసులు ఇవ్వడం దుర్మార్గమని సిఐటియు నాయకులు శరత్ అన్నారు. సందర్భంగా సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మా ఇండ్లు ఖాళీ చేయొద్దంటూ జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. బాధ్యత మహిళలతో కలిసి సిఐటియు, జై భీమ్ నాయకులు కలసి కలెక్టర్ ఆఫీస్ ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. సరే తో మాట్లాడుతూ బాపట్ల అడవి పంచాయతీ పరిధిలో సూర్యలంకలో ఏళ్ల తరబడి కడాలని నమ్ముకొని చేపల వేట చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూ ఉన్నారు. పర్యటకం పేరుతో ఆ ప్రాంతంలో పేదలు నివసించే వీలు లేదంటూ రెవిన్యూ అధికారులు తక్షణమే నివాసాలు ఖాళీ చేయాలని నోటీసులు ఇవ్వటాన్ని తీవ్రంగా ఖండించారు. పర్యటకం పేరుతో ఉన్నపలంగా ఖాళీ చేసి వెళ్లిపోవాలంటే మేము ఎక్కడికి వెళ్లాలి అంటూ గ్యాలర్లు వాపోయారు. వారు నివాసం ఉంటున్న ప్రాంతంలోనే వారికి పట్టాలు ఇవ్వాలని పారు డిమాండ్ చేశారు కార్యక్రమాలు లక్ష్మీ తిరుపతమ్మ స్వాములు మహిళలు వారు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు మండలం,గిద్దలూర్ జెడ్పీ హైస్కూల్ గర్ల్స్ , నందు 10.వ తరగతి చదువుతున్న 30.మంది విద్యార్థిని ల కు హిందీ మోడల్ ప్రాక్టీస్ మెటీరియల్ ఇవ్వడ మైనది ఈ కార్యక్రమంలో.పి. నాగభూషణ రెడ్డి మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్-2. చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. జడ్పీ హైస్కూల్ గర్ల్స్ తో పాటు గిద్దలూరు మండలంలోని ,జడ్పీహెచ్ఎస్ ఉయ్యాలవాడ ,జడ్పీహెచ్ఎస్ సంజీవరావు పేట, జడ్పీహెచ్ఎస్ ముళ్లపాడు, జడ్పీహెచ్ఎస్ బాయ్స్, జడ్.పి.హెచ్.ఎస్ కేఎస్ పల్లి ,జెడ్ పి ఎస్ ఎస్ పొదలకుంటపల్లి ,గవర్నమెంట్ స్కూల్ తురిమెళ్ళ , స్కూళ్లలో చదువుతున్నటువంటి మెరిట్ విద్యార్థులను గమనించి వందమందికి హిందీ మోడల్ ప్రాక్టీస్ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ మెటీరియల్ ద్వారా హిందీ పరీక్షలో 100/100 మార్కులు సంపాదించుకునే అవకాశం ఉంటుంది. మెరిట్ విద్యార్థులు బాగా చదువుకొని మంచి మార్కులు సంపాదిస్తారని ఆ విషయాన్ని గమనించిన ఫాతిమా స్వచ్ఛంద సేవా సంస్థ హిందీ ప్రాక్టికల్ మోడల్ పేపర్స్ పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ . గర్ల్స్ హెడ్మాస్టర్. మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ -2 నాగభూషణ్ రెడ్డి . సగీర్, సుభాన్ ఖాన్, రమాదేవి మేడం, కామేశ్వరి మేడం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## టీడీపీనేత మన్నేపల్లిని సత్కరించిన స్వాములు

సిఎస్ పురం, మేజర్‌న్యూస్: మండలకేంద్రమైన సిఎస్ పురంలోని పామూరు వెళ్లే రహదారి నందుగల అయ్యప్పస్వామి పీఠంలో అయ్యప్ప,శివ,ఆంజనేయ,గోవింద,భవానీ మాలధారణ స్వాములకు సిఎస్ పురం పట్టణానికి చెందిన మండల టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు కుమారుడు మన్నేపల్లి సాయినాయుడు పుట్టినరోజు సందర్భంగా సోమవారం స్వాములకు భోజనవితరణ కల్పించారు.ఈసందర్భంగా పీఠం నిర్వాహకులు, పలువురు ప్రముఖులు బిక్షదాత మన్నేపల్లి శ్రీనివాసులు కుటుంబసభ్యులను స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా యువనేత మన్నేపల్లి సాయినాయుడు భగవంతునిదయ,పెద్దల ఆశీస్సులు కలిగి ఉండాలని తెలిపి జన్నదిన శుభాకాంక్షలు తెలువుతున్నట్లు అన్నారు.ఈకార్యక్రమంలో బిక్షదాతలు, మాలధారణ స్వాములు,పలువురు ప్రముఖులు, స్థానికులు పాల్గొన్నారు.



## రూ.1,55,460 నారాయణస్వామి దేవస్థానం ఆదాయం

సిఎస్ పురం,మేజర్ న్యూస్,,ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం 1,55,460 రూపాయలు వచ్చినట్లు ఈఓ శ్రీగిరిరాజ నరసింహాబాబు తెలిపారు.ఈసందర్భంగా పూజాటికెట్లు విక్రయం ద్వారా 66,550 లడ్డుప్రసాదం అమ్మకం ద్వారా 22,830 శాశ్వత అన్నదాన పథకానికి 54,964 పంచామృత అభిషేకం పూజలకు 5,116 స్వామివారి శ్రీపాద కానుకల వలన 6000 మొత్తం 1,55,460 రూపాయలు వచ్చినట్లు శాశ్వత అన్నదాన పథకానికి సిఎస్ పురం వాస్తవ్యులు గుర్రం పెదమస్తాన్ మౌనిక దంపతులు కుమార్తె హేమశ్రీ, కుమారుడు దేవాన్స్ 10,116 రూపాయలు ధర్మకర్త కె.చినఆదినారాయణ సమక్షంలో ఇచ్చినట్లు ఇఓ నరసింహాబాబు తెలిపారు.

## హౌసింగ్ సర్వేను పరిశీలించిన ఎంపిడివో




సిఎస్ పురం, మేజర్ న్యూస్: పక్కాగృహాల నిర్మాణానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సంభందించి ప్రత్యేక యాప్ నమోదు చేయడానికి నిర్వహిస్తున్న సర్వేను యంపీడిఓ ప్రతాప్ రెడ్డి సోమవారం కోవిలంపాడు పంచా యతీలో పరిశీలించారు. ఈసందర్భంగా పక్కాగృహాల దరఖాస్తుకు ఈనెల 30వతేది వరకు అవకాశం ఉన్నట్లు సంబందిత పత్రాలను తీసుకుని దరఖాస్తు చేసుకోవాలని స్వంతంగా ఇంటి నిర్మాణానికి స్థలం ఉండాలని ప్రభుత్వం అర్హతకలిగిన ప్రతిఒక్కరికి ఇల్లు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈసందర్భంగా సర్వేను పరిశీలించి ప్రతి అంశాన్ని యాప్ నందు జాగ్రత్తగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఒ ప్రతాప్ రెడ్డి,హౌసింగ్ ఎఇ శివారెడ్డి,చిరంజీవి, నాయకులు అమడసాని బాలకేశవరెడ్డి,నరసయ్య, కాశయ్య, స్థానికులు పాల్గొన్నారు.

# దూబగుంటకే రావాలి ట్రిపుల్ ఐటీ: సిపిఐ



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దూబగుంటలో శంఖుస్థాపన చేసిన ట్రిపుల్ ఐటీ నిర్మించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఉప తహసీల్దార్ శివరామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సయ్యద్ మౌలాలి మాట్లాడుతూ అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా దూబగుంటలో శంఖుస్థాపన చేసిన త్రిబుల్ ఐటీ పనులు ఇప్పటికీ ప్రారంభం కాలేదన్నారు. కరవుతో నలిగిపోయిన పామూరు మండలానికి ఈ విద్యాసంస్థ వస్తే అభివృద్ధికి కొత్త దారులు తెరుచుకుంటాయి అని తెలిపారు. తెలుగు దేశం ప్రభుత్వం ప్రకటించిన రెండు త్రిబుల్ ఐటీ విద్యాసంస్థల్లో ఒకదాన్ని అప్పటి కనిగిరి ఎమ్మెల్యే కదిరి బాబురావు ప్రత్యేక కృషితో దూబగుంటకు మంజూరు చేయించి ముఖ్యమంత్రి స్వయంగా శంఖుస్థాపన చేసినప్పటికీ పనులు మొదలుకాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై దృష్టి పెట్టకపోవడంతో ప్రజల్లో నిరాశ నెలకొన్నదన్నారు. ఇటీవలి రోజుల్లో కనిగిరి మండలం బల్లిపల్లి గ్రామంలో సాంకేతిక విద్యాసంస్థ నిర్మిస్తామన్న వార్తలతో పామూరు మండల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని పేర్కొన్నారు.దూబగుంటలోనే త్రిబుల్ ఐటీ వస్తే రాష్ట్రం నలుమూలల నుంచి విద్యార్థులు వస్తారు అన్నారు. వసతి గృహాలు, చిన్న వ్యాపారాలు, రవాణా దారులుసమగ్ర అభివృద్ధి సాధ్యమయ్యి పామూరుకు కొత్త ఊపిరి వస్తుంది అన్నారు.శంఖుస్థాపన చేసిన అదే భూమిలోనే విద్యాసంస్థ నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. త్రిబుల్ ఐటీ విద్యాసంస్థను మరో ప్రాంతానికి తరలించే ప్రయత్నాలు ప్రజాస్వామ్య వైఖరికి విరుద్ధమన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, మండల కార్యదర్శి పొతల ప్రభాకర్, సహాయ కార్యదర్శి రాగిపాటి సూరిబాబు, పాలపర్తి మస్తాన్ రావు, వెంకట్‌రెడ్డి, ప్రసాద్, దేవాకుమార్, మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ భవనం భూమి పూజలో ఎస్‌టిఆర్

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉమ్మనపల్లి పంచాయతీ లో పంచాయతీ భవనానికి శంకుస్థాపన సోమవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల టీడీపీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి గారు పాల్గొని మాట్లాడుతూ డైనమిక్ హీరో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ నరసింహారెడ్డి గారి కృషితో ఈరోజు ఉమ్మనపల్లి గ్రామంలోపంచాయతీ భవనం నిర్మించుకోవడం జరుగుతుందని కూటమి ప్రభుత్వం ప్రతి మారుమూల ప్రాంతానికి పంచాయతీ భవనం ఏర్పాటు చేసి పల్లె సీమలను వెలుగులోకి తేవాలని లక్ష్యంతో పనిచేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలోమాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు యలనాటి చిన్న కోటయ్య గారు బూత్ ఇన్చార్జి యలనాటి బలరాం మండల టీడీపీ మహిళా అధ్యక్షురాలు సుబ్బలక్ష్మి గారు, మండల టీడీపీ నాయకులు చీకటి వెంకటసుబ్బయ్య గారు, సుమిత్ర తిరుపతి రెడ్డి గారు, సొసైటీ డైరక్టర్ వేసపోగు రాజేష్ గారు, తిమ్మారెడ్డి పల్లి సర్పంచ్ కూడలి దశరథ, మండల ఐ టీడీపీ కో ఆర్డినేటర్ అశోక్, వేంకటేశ్వర రెడ్డి గారు, పులేం బాల శ్రీహరి మరియు అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు



## ప్రమాద బీమా చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ నాగబాబు

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మార్కాపురం నియోజకవర్గ జనసేన క్రియాశీలక సభ్యులు సప్పరపు వెంకటేష్ కుటుంబానికి 5 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ నాగబాబు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు మరియు జనసేన పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ పాల్గొనడం జరిగింది. అదేవిధంగా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయం నందు ఈ క్లిష్ట సమయంలో సప్పరపు వెంకటేష్ కుటుంబానికి ప్రమాద బీమా సదుపాయం కల్పించి మరియు వ్యక్తిగతంగా సహాయం చేసిన జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ కి వారి కుటుంబం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ సప్పరపు వెంకటేష్ మరణం వారి కుటుంబానికి తీర్చలేని విషాదమని, ఈ కష్ట సమయాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలని, ఈ క్లిష్ట సమయంలో జనసేన పార్టీ మీకు అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, బెల్లంకొండ గోపి, ఉమ్మడి రవీంద్ర, కంబం వెంకట రమణ, ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## దాసరిపల్లిలో కేఎస్ఎస్ సమావేశం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దాసరిపల్లి కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీలో మండల మహిళా అధ్యక్షురాలు అనుమాటీ సుబ్బలక్ష్మి అధ్యక్షతన గ్రామ పార్టీ అధ్యక్షులు గుమ్మ కొండయ్య, కాటేపల్లి చిన్న ఆవులయ్య ఆధ్వర్యంలో కెట ఎస్ ఎస్ సభ్యుల గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది ఈముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపత రెడ్డి గారు పాల్గొన్నారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని, ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళల కొరకు ఉచిత బస్సు ప్రయాణం అందరూ వినియోగించుకోవాలని, గ్యాస్ సిలిండర్లు, పెన్షన్స్, ఇస్తున్నారని, మన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి కొరకు అలాగే టిడిపి పార్టీ అభివృద్ధి కొరకు మహిళలంతా కృషి చేయాలని ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమాలను అభివృద్ధి పథకాలను మహిళలందరూ వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యూనిటీ ఇన్చార్జి రెడ్డం తిరుపతిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కోటపాటి శేషయ్య యూనిటీ ఇన్చార్జి దేవి రెడ్డి రాజారెడ్డి మండల కార్యనిర్వాహ కార్యదర్శి చీకటి వెంకటసుబ్బయ్య మండల కార్యదర్శి,సుమిత్ర తిరుపతిరెడ్డి, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ కూడలి అరుణ దశరథ మండల బీసీ సెల్ అధ్యక్షులు అంబటి అనిల్ కుమార్ మండల ఐటీడీపీ కోఆర్డినేటర్ ఎండ్లూరి అశోక్ తదితర గ్రామ టీడీపీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.



## సిమెంట్ లారీ ఢీకొని యువకుడి మృతి

కంభం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలోని కంభం పట్టణంలో సోమవారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో సయ్యద్. షేర్ అలీ (23)అక్కడికక్కడే మృతి చెందాడు. సిమెంట్ లోడుతో వెళుతున్న లారీ బైకును ఢీకొట్టడంతో ఈ విషాదకర ఘటన చోటు చేసుకుంది. సిమెంట్ లోడుతో వెళుతున్న ఒక భారీ లారీ, కంభం పట్టణంలోని ప్రధాన రహదారిపై వేగంగా వస్తూ ఎదురుగా బైకుపై వస్తున్న సయ్యద్. షేర్ అలీ (23) అనే యువకుడిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదం ధాటికి యువకుడి తల మొత్తం నుజ్జునుజ్జు అయింది.తీవ్ర గాయాల కారణంగా షేర్ అలీ సంఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోయడు. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ లారీని వదిలి పారిపోయినట్లు సమాచారం.సమాచారం అందుకున్న కంభం పట్టణ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పంచనామా నిర్వహించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. లారీ డ్రైవర్‌ను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు.

## ప్రమాద బీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్సీ నాగబాబు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గానికి చెందిన హుకుమతిరావు, నాగంజనేయులు కుటుంబానికి ప్రమాద బీమా 5లక్షలు రూపాయల చెక్కును మంగళగిరి తాడేపల్లి అన్నపూర్ణ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్సీ నాగరబాబు భాధిత కుటుంబసభ్యులకు అందించారు.. జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జనసేన పార్టీలో పనిచేసే కార్య కర్తల కుటుంబాల భరోసా కోసం ప్రతిష్ఠాత్మ కంగా ప్రవేశపెట్టిన యజ్ఞంలో భాగంగా జన సేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఉండటంతో వారి కుటుంబ సభ్యులకు జనసేన పార్టీ రూ.5 లక్షలు చెక్కును అందజేశారు.. బాపట్ల జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్, హుకుమతి రావు నాగంజనేయులు, వారి భార్యను అన్నపూర్ణ కన్వెన్షన్ హాలుకు తీసుకువెళ్లి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు చేతుల మీదగా చెక్కులు ఇప్పించారు. వారి కుటుంబ సభ్యులు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి జనసేన నాయకులు విన్నకోట సురేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 220 మంది క్రియాశీలక సభ్యుల కుటుం బాలకు రూ.11 కోట్లు ఈ విధంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, బాపట్ల నియోజకవర్గ జనసేన నాయకులు పసుపులేటి మహేష్, గరిగంటి శ్రీనివాసరావు, సాయిన రాంబాబు, గుర్రాల రామారావు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## గుంతలుగా మారిన రోడ్డు

గిద్దలూరు మేజర్ న్యూస్ గిద్దలూరు మండలంలోని కొంగలవీడు గ్రామ పంచాయతీ సర్పంచ్ సర్పంచి లక్ష్మీ ప్రసన్న భర్త రాజ భూపాల్ గత రెండు సంవత్సరాలుగా ఉన్నటువంటి గుంతలుగా మారిన రోడ్డు రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్న రోడ్డుపై పలువురు గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్న ఆ ప్రాంత గ్రామస్తులు తెలిపారు ఈ రోడ్డు వెడల్పు తక్కువ కావడంతో పైగా గుంతలవటంతో ఈ రోడ్డులో రాకపోకలకు అంతరాయం కలుగుతున్నాయి.ఈ రోడ్డులో గిద్దలూరు కొంగలవీడు నరవబయిన పల్లె వేములపాడు అంకిరెడ్డి పల్లె గ్రామాలు ఉన్నాయి. కావున అధికారులు గమనించి తమ సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల మండలంలోని చిన్న గుడి పాడుగ్రామంలో జరిగిన రైతన్న మీకోసం వారోత్సవాల్లో ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్. గూడూరి. ఎరిక్షన్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో వివిధ శాఖ అధికారులు ఈనెల 24 నుండి 29 వరకు ప్రతి రైతు ఇంటికి వెళ్లి అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.రాష్ట్రంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. అన్నదాతలకు పెట్టుబడి సాయం అందించడంతో పాటు, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అన్నారు. గ్రామంలోని రైతులు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన, అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.గత ప్రభుత్వ హయాంలో రైతులు పడిన ఇబ్బందులను తొలగించి, వ్యవసాయాన్ని పండుగలా మార్చే బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో సహాయ వ్యవసాయ సంచారకులు. ఈ. వెంకటరమణ. తాసిల్దార్. సిహెచ్. అశోక్ కుమార్ రెడ్డి. ఎంపీటీవో. ప్రసున్న దేవి. మండల వ్యవసాయ శాఖ అధికారి. డి. జవహర్ లాల్ నాయక్. ఆర్.ఎస్.కె. సిబ్బంది. టీం నెంబర్స్. రైతులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## ఆంధ్రాబ్యాంక్ విశ్రాంత ఉద్యోగుల వితరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రా బ్యాంక్ వ్యవస్థాపకుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య 146వ జయంతిని పురస్కరించుకుని ఆంధ్రాబ్యాంక్ విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు సోమవారం 24వ సాయంత్రం స్థానిక ఒంగోలులోని హౌసింగ్ బోర్డు కాలనీలోని నిరాశ్రయ మహిళలకు ఆశ్రయమైన శక్తిసదన్‌కు నిత్యావసరాలను వితరణ చేశారు. ఈ సభకు ఆంధ్రాబ్యాంక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాజేశ్వరరావు అధ్యక్షత వహించి ఆంధ్రప్రదేశ్ మహిళాభ్యుదయ సమితి అధ్యక్షురాలు శ్రీమతి తేళ్ళ అరుణ సమక్షంలో బియ్యం, నూనె, చింతపండు, కందిపప్పు వంటి నిత్యావసరాలను సంస్థకు అందజేశారు. ఆంధ్రాబ్యాంక్ విశ్రాంత ఉద్యోగుల సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ రావు, రీజనల్ సెక్రటరీ వి.పార్థసారధి, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ యు.వి రత్నం, జి.వి శేషగిరిరావు, సి.హెచ్ త్యాగరాజు, బి.ఎమ్.ఎన్ స్వామి, డి.బ్రహ్మయ్య తదితరులు పాల్గొని పట్టాభి సీతారామయ్యకి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాళం నరసమ్మ, సింహాద్రి జ్యోతిర్మయి, బీరం అరుణ, శక్తిసదన్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## యరజర్లలో ఎన్‌సిసి శిబిరం ప్రారంభం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగర పరిధిలోని క్విస్ ఇంజనీరింగ్ కాళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 7వ రోజుల ఎన్‌సిసి ప్రత్యేక శిబిరం సోమవారం యరజర్ల గ్రామంలో ప్రారంభం అయ్యింది. ప్రారంభ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. వై.వి హనుమంతరావు ప్రారంభించి, గ్రామాభివృద్ధిలో యువత సేవాధర్మం ఎంత ముఖ్యమో వాలంటీర్లకు వివరించారు. క్విస్ విద్యా సంస్థల చైర్మన్ డా. ఎన్. సూర్య కళ్యాణ చక్రవర్తి వాలంటీర్లతో మాట్లాడి స్వదేశీ భావన, వికసిత్ భారత్ విజన్ గురించి చర్చించారు. యువత జాతీయ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా నోడల్ ఆఫీసర్ ఎన్ఎస్ఎస్ డా. ఏ. వసుబాబు, డీన్ ఎన్ఎస్ఎస్ డా. జి. నవనీతకృష్ణన్ సమన్వయం చేశారు. వారం రోజుల పాటు గ్రామ శుభ్రత, మొక్కల నాటకం, వైద్య శిబిరం, అవగాహన కార్యక్రమాలు, పాఠశాల విద్యార్థులతో పరస్పర చర్యలు వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎన్ఎస్ఎస్ యూనిట్ తెలిపింది.

## నేటి నుండి 29 వరకు 'రైతన్న మీకోసం'



కొత్తపట్నం, మేజర్ న్యూస్ : మండలంలోని రైతు సేవా కేంద్రాల పరిధిలో రైతన్న మీకోసం వారోత్స వాలు జరుగుతున్నాయని మండల వ్యవసాయ అధికారి జి. కిషోర్ బాబు తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా గ్రామ వ్యవసాయ సహాయకులు అధ్యక్షుడిగా ఉండి మిగిలినటువంటి వ్యవ సాయ అనుబంధ శాఖల పశుసంవర్ధక, మత్స్య, ఉద్యానవన, రెవెన్యూ, విద్యుత్ శాఖ అభ్యుదయ రైతులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్ మీరు ఒక టీంగా ఏర్పడి గ్రామంలో ఉన్నటువంటి ప్రతి రైతు కుటుంబాన్ని దర్శించి ముఖ్యమంత్రి ఇచ్చినటువంటి సందేశ పత్రాన్ని ఆ కుటుంబానికి అందజేసి ఆ కుటుంబము వ్యవసాయ సాగుబడిలో తీసుకోవలసినటువంటి మార్పులు చేర్పులను తెలియపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు ఈ సర్వే కార్యక్రమాన్ని చాలా నిశితంగా పర్యవేక్షిస్తూ ఉన్నారు. రైతులందరూ కూడా సహకరించి వారికి ఉన్నటువంటి లోటు పాట్లను సిబ్బందికి తెలియజేసి సమగ్ర ప్రణాళికలు తయారు చేయడంలో భాగస్వాములు కావాలన్నారు.

# పేదల భూములు పెద్దలకు కట్టబెట్టే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలి

**అసైన్డ్ భూముల ఫ్రీ హూల్డ్ నిషేధం కొనసాగించాలి**

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాకార్యదర్శి కంకణాల ఆంజనేయులు విజ్ఞప్తి**



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ప్రజా అవసరాల కోసం కేటాయించబడిన భూములు, ప్రభుత్వాలు పేదలకు పంచిన భూములను కొనుగోలు అమ్మకాల మీద ఇప్పటివరకు ఉన్న నిషేధాన్ని తొలగించాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనను విరమించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు అన్నారు. సోమవారం చీమకుర్తి లోని పంగులూరి కృష్ణయ్య భవన్లో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటి సమావేశం తన్నీరు సుజాత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఫ్రీ హోల్డ్ భూముల నిషేధం రద్దు - పేదలపై ప్రభావం అనే అంశం మీద ఆంజనేయులు మాట్లాడుతూ భూములు ఫ్రీ హోల్డ్ కల్పించడం అంటే పేదల చేతుల్లోని భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడమేనని అన్నారు. అనేక భూ పోరాటాల ఫలితంగా 1955లో భూసంస్కరణల చట్టం వచ్చిందని తెలిపారు. అలాంటి చట్టాల తోటి పేదలకు భూమి పంచబడిందని తెలిపారు. కానీ గ్రామీణ ప్రాంతాల్లోని పెత్తందారులు అదిరించి, బెదిరించి దౌర్జన్యాలకు పాల్పడి ఆ భూముల్ని కబ్జా చేశారని అన్నారు. అటువంటి పరిస్థితుల్లో పేదలకు ఇచ్చిన భూములు వారికే చెందే విధంగా చట్టం కావాలని చేసిన పోరాటాలతో 1977 లో అసైన్డ్ భూముల బదిలీల నిషేధం చట్టం (9/77 పిఓటి యాక్ట్) వచ్చిందని తెలిపారు. అన్యా క్రాంతమైన భూములపై సమగ్ర విచారణ జరిపి పేదలకే ఆ భూములు పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం పోరాడుతున్నదని తెలిపారు. పేదల భూములు కాపాడాలనే మాట విస్మరించి భూ ఆక్రమణదారులకు అండగా నిలిచే చర్యలకు ప్రభుత్వాలు పాల్పడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ జీవో ప్రకారం ఇప్పటివరకు పేదల చేతుల్లో ఉన్న అసైన్డ్ భూములు అమ్ముకోవచ్చు, కొనవచ్చు, రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చనేటువంటి అవకాశం కల్పిస్తున్నదని అన్నారు. పేదల వ్యతిరేకమైన ఈ నిర్ణయాన్ని ప్రభు త్వం వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ సమా వేశంలో సంఘం మండల కార్యదర్శి కంకణాల వెంకటేశ్వర్లు మండల కమిటీ సభ్యులు గంగుల చెన్నకేశవులు, వేమకొండయ్య, మెండెమ్.అంజయ్య, వి.సుబ్బారావు, జె. ఎలమంద, వంజా చెన్నయ్య, ఎం శ్రీను, జి భవాని, కే ప్రభుదాస్, కె. మణి, పి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మండలంలోని పాదర్తి గ్రామ సముద్ర తీరం ఓడ్డుకు సుమారు 40-45 సంవత్సరాల వయస్సు గల మగ మనిషి శవము కొట్టుకొని వచ్చినది. ఈ శవం ఎత్తు సుమారు ఐదు అడుగుల ఏడు అంగుళాలు ఎత్తు కలిగి, బ్లూ కలర్ ఫుల్ చేతుల చొక్కా, బ్రౌన్ కలర్ షాట్ మరియు ప్లాస్టిక్ (నరం)బ్లూ కలర్ కలిగిన మొలతాడు కలదు ఆ వ్యక్తి ఆచూకీ తెలిసినవారు ఎస్ఐ కొత్తపట్నం ఫోన్ నెంబర్ 91 211 02 126 సిఐ టూ టౌన్ ఒంగోలు ఫోన్ నెంబర్ 9121102124 తెలుపుగలరని కోరారు.

## రైతన్నా మీకోసం వారోత్సవాలను శ్రద్ధతో నిర్వహించండి

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: రైతన్న మీకోసం వారోత్సవాలపై గ్రామ స్థాయి బృందాలకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయం నందు వ్యవసాయ అధికారి పోతినేని వెంకట్రావు అధ్యక్షతన తాసిల్దార్ కే. ప్రవీణ్ కుమార్ ఎంపీడీవో తేళ్ల రవికుమార్ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయుటకు తీసుకోవాల్సిన వివిధ అంశాలను గురించి వివరించారు. రైతు సేవా కేంద్రం ఇంచార్జిగా ఉన్న వ్యక్తి టీమ్ లీడర్ గా ఏడు మందితో ఒక బృందముగా ఏర్పాటు చేయబడినవారు ప్రతి రోజు మూడు గృహాలు ఒక క్లస్టర్‌గా ఒక్క రోజులో ముప్పై క్లస్టర్‌లు సందర్శించాలి, ప్రతి రైతుకు వ్యవసాయం, విత్తనాలు, ఎరువులు, పంటలు ఎంపిక, దిగుబడి, క్రిమిసంహారక మందులు, వ్యవసాయ పనిముట్లు, మార్కెటింగ్, వాతావరణ అంశాలు, రైతు ప్రయోజన పథకాలు వివరంగా తెలపాలి. ముఖ్యమంత్రి గారి సందేశ పత్రాన్ని అందజేసి అందులోని పంచ సూత్రాలు మరియు పలు ముఖ్య అంశాలను తెలియజేయునది నవంబర్ 24 నుండి 29 వరకు నిర్వహించాలి. ఈ కార్యక్రమంలో అందరు అగ్రికల్చర్ ఆర్టికల్చర్ యానిమల్ హస్బండ్రీ అసిస్టెంట్స్ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ ఎనర్జీ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.



## పిఆర్సీ కమిషన్‌ను వెంటనే నియమించాలి

**ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్‌రెడ్డి**



ఒంగోలు, మేజర్‌న్యూస్: పిఆర్సీ కమిషన్‌ను వెంటనే నియమించాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సంఘం ఒంగోలు పట్టణ, తాలూకా కార్య నిర్వాహక కమిటీ సమావేశం నగరంలో సంఘ కార్యాలయంలో నిర్వహించారు. సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, డైరీ కం హ్యాండ్ బుక్ -2026కు సంబంధించి ప్రకటనలను వెంటనే రాష్ట్ర సంఘానికి అందజేయాలని, సంఘ పటిష్టతకు పలు సూచనలు చేశారు. పిఆర్సి కమిషన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా కార్యదర్శి వర కుమార్, ట్రెజరర్ రంగారెడ్డి, ఒంగోలు పట్టణ అధ్యక్షులు మోటా శ్రీనివాసరావు, తాలూకా అధ్యక్షులు సురేష్ బాబు, మహిళా విభాగం అధ్యక్షురాలు రజిత, మానస, చంద్రశేఖర్, శ్రీనివాసులు, ఏసురత్నం, చెంచారావు, ప్రసన్న, సుమతి, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబాన్ని 'స్వామిత్వ' సర్వే చేయాలి



కొత్తపట్నం, మేజర్ న్యూస్: ప్రతి కుటుంబాన్ని స్వామిత్వ సర్వే చేయాలని ఎంపీడీవో శ్రీకృష్ణ అన్నారు. సోమవారం మడనూరు గ్రామంలో సోమిత్వ గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబాన్ని స్వామిత్వ సర్వే చేయడం జరిగింది. వారందరికీ ఇంటి యాజమాన్యపు హక్కును ఇవ్వాలి, దానితోపాటు ప్రతి ఇంటికి తూర్పు, పడమట, ఉత్తరం, దక్షణం హద్దులు అన్ని కరెక్ట్‌గా ఉన్నాయా కొలతలు వారు అనుకున్నట్టే ఉన్నాయా అనే దానిపై ప్రజలతో మమేకమై మాట్లాడటం జరిగింది. డిప్యూటీ ఎంపీడీవో వేణుగోపాలకృష్ణ మూర్తి మాట్లాడుతూ స్వామిత్వ సర్వే లో పత్రాలు పోందిన ప్రతి కుటుంబా సభ్యులు కు సచివాలయ సిబ్బంది 9(2) నోటీసు పత్రాలు ఇచ్చి మీటింగ్ పిలవడం జరిగింది. ఈ పత్రాలు ప్రకారం ప్రతి ఒక్కరికి హద్దులు కరెక్ట్‌గా ఉన్నాయి లేవా మీరే చూసి ఏ విషయం మాకు చెప్పాలని చెప్పి మాట్లాడటం జరిగింది. వాయల బాలాజీనాథ్ (సెక్రెటరీ) శేషమ్మ సెక్రెటరీ 2మేకల జకరయ్య బత్తుల శ్రీనివాసరెడ్డి బత్తుల శివరాం షేక్ ఖాసిం మనంశ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.